అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :213 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 06 - ఫభ్రవరి - 2026

## బొగ్గు గనిలో పేలుడు...10 మంది మృత్యువాత



మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు

ఘటనలో 10 మంది కార్మికులు అక్కడికక్కడే మృతి

మృతుల్లో ఎక్కువ మంది అసోం వాసులుగా అనుమానం

ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

ఢిల్లి : మేఘాలయలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తాష్టె ప్రాంతంలోని ఓ బొగ్గు గనిలో గురువారం పేలుడు సంభవించడంతో, కనీసం 10 మంది కార్మికులు మరణించారు. ఈ దుర్ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. వార్తా సంస్థల కథనాల ప్రకారం, గని లోపల ఈ పేలుడు జరగడంతో కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా అసోం రాష్ట్రానికి చెందిన మిగతా..2లో

## చెన్నైలో బర్డ్ ఫ్లూ కలకలం



చెన్నైలో 1,500 కాకులు మృతి...

మరణించిన కాకుల్లో ఏవియన్ ఇన్ ఫ్లుయెంజా ఉన్నట్లు నిర్ధారించిన ల్యాబ్

తమిళనాడు ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసిన కేంద్ర ప్రభుత్వం

చనిపోయిన పక్షులను తాకవద్దంటూ ప్రజలకు అధికారుల హెచ్చరిక

కేరళ, బీహార్‌లలోనూ బర్డ్ ఫ్లూ కేసులు నమోదు

చెన్నైలో 1,500కు పైగా కాకులు మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇది బర్డ్ ఫ్లూ (ఏవియన్ ఇన్ ఫ్లుయెంజా) కారణంగానే అని నిర్ధారణ కావడంతో మిగతా..2లో

## హన్మకొండలో మేడారం హుండీల లెక్కింపు ప్రారంభం



★ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

★ టీటీడీ కల్యాణ మండపంలో హుండీల లెక్కింపు

★ లెక్కింపునకు పది రోజుల సమయం పట్టే అవకాశం

హైదరాబాద్: ఆసియా అతిపెద్ద గిరిజన జాతర మేడారం హుండీల లెక్కింపు ప్రారంభమైంది. హుండీల లెక్కింపునకు పది రోజుల సమయం పడుతుందని భావిస్తున్నారు. రెండేళ్లకోసారి వచ్చే ఈ మహా జాతర గత నెల 28 నుంచి 31 వరకు జరిగింది. సమ్మక్క, సారలమ్మలను కోట్లాది మంది భక్తులు దర్శించుకుంటారు. జాతరకు నెల రోజుల ముందు, మిగతా..2లో

## బీజేపీని గెలిపిస్తే రూ.500 కోట్లు తీసుకొస్తాం

### హుజూరాబాద్‌లో బండి సంజయ్ ప్రకటన

- గ్రామ పంచాయతీలకు కేంద్రం రూ. 259 కోట్లు విడుదల చేసిందని వెల్లడి
- కేంద్రం నుంచి వందల కోట్ల రూపాయల నిధులు తెచ్చామన్న బండి సంజయ్
- బీజేపీని గెలిపిస్తే మినీ స్టేడియం నిర్మిస్తామని హామీ


వివరాలు 2లో..

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. హుజూరాబాద్‌లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.259 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత కొన్నేళ్లుగా హుజూరాబాద్ అభివృద్ధి చెందలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. కేంద్రం నుంచి అభివృద్ధి పనుల కోసం వందల కోట్ల రూపాయలు తీసుకొచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని పరికరాలను తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అవసరమైన సిబ్బందిని నియమించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హుజూరాబాద్ అభివృద్ధికి పైసా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మినీ స్టేడియం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అన్ని రకాల పన్నులు పెంచుతారని ఆరోపించారు. రాబోయే బడ్జెట్‌లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై బండి సంజయ్ స్పందించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఇతర హామీల్లాగే ఇదీ ఉందని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మాత్రమే తెలంగాణకు ఇళ్లు వచ్చాయని అన్నారు. కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి చర్లపల్లి జైలులో రెండు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి కూడా కదిలించలేకపోయారని అన్నారు.

## తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలి

- ఏపీలో ఎన్నో విమానాశ్రయాలు ఉన్నా తెలంగాణలో ఎందుకు లేవని ప్రశ్న
- కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు అయిందని విమర్శ
- దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణ నుంచే వెళుతున్నాయని ఆగ్రహం



హైదరాబాద్ : తెలంగాణను రక్షించుకోవాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇన్నాళ్లు తెలంగాణలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలేనని, మిగతా..2లో

## బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు.. అసెంబ్లీలో మమతా బెనర్జీ కీలక ప్రకటన


2

★ సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన

★ బీఎస్ఎఫ్ అధికార పరిధి నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్

★ దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

## ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానానికి ఆమోదం

### రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ఆమోదం తెలిపిన లోక్‌సభ

ప్రధాని మోదీ ప్రసంగం లేకుండానే ఆమోదించిన దిగువసభ



ఢిల్లి : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల వేళ ఆసక్తికర సంఘటన జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి లోక్‌సభ గురువారం ఆమోదించింది. సాధారణంగా ఈ తీర్మానంపై ప్రధాని ముగింపు ఉపన్యాసం ఇస్తారు. కానీ, ఈసారి ప్రధాని ప్రసంగం లేకుండానే ఆ తీర్మానాన్ని ఆమోదించడం గమనార్హం. ప్రధాని ప్రసంగం లేకుండా ఈ తీర్మానం ఆమోదించడం 2004 తర్వాత ఇదే మొదటిసారి. లోక్‌సభలో ప్రధాని మోదీపై దాడి చేయడానికి కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్లాన్ చేసారని లోక్ సభ వర్గాలు తెలిపాయి. ప్రధానిని సభలోనే చుట్టుముట్టేందుకు పథక రచన చేసినట్లు తెలిసినట్లు వెల్లడించాయి. ఈ క్రమంలో భద్రతా కారణాల దృష్ట్యా స్పీకర్ ఓం బిర్లా సభను అర్థాంతరంగా వాయిదా వేశారు. ఫలితంగా, దశాబ్దాల సంప్రదాయానికి భిన్నంగా, ప్రధాని మోదీ ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది.

### స్పందించిన స్పీకర్

ఈ అంశంపై స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. "రాజకీయ విభేదాలను స్పీకర్ స్థానం వరకు తీసుకురావడం ఈ సభ సంప్రదాయం కాదు. నిన్న కొంతమంది ఎంపీలు సభలో ప్రవర్తించిన తీరు హేయమైనది. ప్రధాని ప్రసంగం సమయంలో గొడవ చేయాలని కాంగ్రెస్ ఎంపీలు ప్లాన్ చేశారు. వారు ప్రధాని కుర్చీని చుట్టుముట్టారు. ఆ సమయంలో ప్రధాని సభకు వస్తే పరిస్థితి అదుపుతప్పుతుందని భావించాను. అందుకే ఆయనకు సలహా ఇచ్చి సభకు రావొద్దని చెప్పాను. ఇది పార్లమెంట్ చరిత్రలోనే మాయని మచ్చ" అని స్పీకర్ పేర్కొన్నారు. వాస్తవానికి బుధవారం సాయంత్రం 5 గంటలకు ప్రధాని మోదీ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించాల్సి ఉంది. కానీ, విపక్ష ఆందోళనల నేపథ్యంలో మిగతా..2లో

## భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు పెద్ద దేశాలు ఆసక్తి'

- విపక్షాల నిరసనల మధ్యే రాజ్యసభలో మోదీ ప్రసంగం
- ప్రధాని ప్రసంగం సమయంలో విపక్ష సభ్యుల వాకౌట్
- రాజ్యసభ నుంచి వాకౌట్ చేసిన విపక్ష సభ్యులు
- విపక్ష సభ్యుల నిరసనల మధ్య ప్రధాని మోదీ ప్రసంగం


2లో

ఢిల్లి: భారత్‌తో వాణిజ్య ఒప్పందాలు చేసుకునేందుకు పెద్దపెద్ద దేశాలు ఆసక్తి చూపుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. యూరోపియన్ యూనియన్‌లోని 27దేశాలతోపాటు ఇటీవల అమెరికాతో ఒప్పందం జరిగినట్లు చెప్పారు. ఈ ఒప్పందాల విషయమై ప్రపంచదేశాలన్నీ భారత్‌ను ప్రశంసిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందం జరగటంతో ప్రపంచవ్యాప్తంగా స్థిరత్వం పెరుగుతుందనే భరోసా ప్రపంచదేశాల్లో ఏర్పడిందన్నారు. అమెరికాతో ఒప్పందం తర్వాత భరోసా మరింత పెరిగిందన్నారు. అయితే స్థిరత్వంతోపాటు వేగం పెరుగుతుందని ప్రధాని మోదీ తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించారు. '

## రోజుకో ఊరిలో - రాత్రివేళలో వేటాడుతున్న పెద్దపులి

### భయాందోళనలో జనం


2

- థర్మల్ డ్రోన్స్ ద్వారా పులిజాడ గుర్తించేందుకు చర్యలు
- పులి మళ్లీ ఎర్రంపాలెం ప్రాంతానికి వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రిపూట ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచన

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను అరెస్టు చేయాలి

## బీజేపీకి రేవంత్ రెడ్డి డిమాండ్

- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమన్న ముఖ్యమంత్రి
- ఏపీలో అధికారం కోల్పోతామని తెలిసినా సోనియా తెలంగాణ ఇచ్చారని వ్యాఖ్య
- అసెంబ్లీకి రాని కేసీఆర్‌కు వేతనం కట్ చేయవద్దా అని ప్రశ్న



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో కేసీఆర్, హరీశ్ రావును, ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో కేటీఆర్‌ను అరెస్టు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమని విమర్శించారు. బీఆర్ఎస్ అగ్ర నాయకులను అరెస్టు చేసిన తర్వాతనే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నేతలు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ కరీంనగర్ గడ్డ మిగతా..2లో

## క్షమాపణ అడగకుండా ఎదురుదాడి భగవంతుడి ముందు మోకరిల్లే వరకు వదలం

★ నెయ్యి లేదని అన్ని నివేదికల్లో తేటతెల్లమైంది

★ ఏ నివేదికలోనూ క్లీన్‌చిట్ ఇవ్వలేదనేది వాస్తవం

★ ఫిష్ ఆయిల్, పందికొవ్వు ఉండే అవకాశం

★ ఈ అంశం ఏ ఒక్క మతానికి సంబంధించినది కాదు


2లో..

అమరావతి : భగవంతుడుపై పగ పట్టి ఏడుకొండల్ని రెండు కొండలుగా చిత్రీకరించిన నేపథ్యం వైఎస్సార్సీపీది అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆరోపించారు. భగవంతుడితో పెట్టుకున్నవాడు సర్వనాశనం అయిపోతాడు తప్ప బతికి ఉన్న దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుణ్ణి క్షమాపణ కోరకుంటే మట్టి కరిసిపోతారని

మొదటి పేజి తరువాయి

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను అరెస్టు చేయాలి

# బీజేపీకి రేవంత్ రెడ్డి డిమాండ్

నుంచే హామీ ఇచ్చి నెరవేర్చారని అన్నారు. ఏపీలో అధికారం కోల్పోయినా మాట తప్పలేదని అన్నారు. ఏపీ పెట్టుబడిదారులు అడ్డుపడినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినప్పటికీ ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని, కానీ ప్రజల ఆకాంక్షలను వారు నెరవేర్చలేకపోయారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే తమపై కొంతమంది విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని ఆ కుటుంబం దాడి చేస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ నెల నెలా వేతనం తీసుకుంటున్నారు కానీ సభకు మాత్రం రావడం లేదని, ఒక్కరోజు కూడా అసెంబ్లీకి రాని ఆయనకు వేతనం కట్ చేయవద్దా అని ప్రశ్నించారు. లోక్ సభ ఎన్నికల్లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను బీఆర్ఎస్ గెలిపించిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల కోసం బీజేపీ జాతీయ అధ్యక్షుడిని తీసుకువచ్చిందని, కానీ కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను అరెస్టు చేశాకే వారు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. రెండేళ్లు మీరేం చేశారని బీజేపీ ప్రశ్నిస్తోందని, కానీ పదేళ్లు వారేం చేశారో చెప్పడం లేదని చురక అంటించారు. మోదీ, అమిత్ షా ఎవరిని తీసుకొచ్చినా మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క సీటు బీజేపీ గెలవదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. అలాంటప్పుడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు తెలంగాణకు ఎందుకోసం వచ్చినట్లని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో సీబీఐ విచారణ చేయించాలని అసెంబ్లీ తీర్మానం చేసి పంపిస్తే కేంద్రం స్పందించలేదని మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు కేసులో చర్యలు తీసుకోవాలని కోరినా స్పందించడం లేదని ఆరోపించారు. మెట్రో రైలు మంజూరు చేయలేదని, మూసీ ప్రక్షాళనకు నిధులు ఇవ్వలేదని అన్నారు. కాళేశ్వరం బీఆర్ఎస్‌కు ఏటీఎంలా మారిందని మోదీ, అమిత్ షా కూడా అన్నారని గుర్తి చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. వెయ్యి బస్సులకు ఆడబిడ్డలను యజమానులుగా చేశామని, రెండేళ్లలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు. కానీ బీఆర్ఎస్ హయాంలో ఆడబిడ్డల చీరల్లో కూడా కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు.

## తిరుమల పవిత్రత దెబ్బతీసేలా వ్యవహరించారు

అనంతరం కూటమి నేతలు మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు దేవుడంటే కూడా లెక్కచేయలేదని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘోరమైన నేరశీ చేసి మాహా పాపానికి ఒడికట్టి ఎదురుదాడి చేస్తున్నారన్న సీఎం, విషయాన్ని ఇంతటితో వదలమని స్పష్టం చేశారు. బ్రిటీష్ వాళ్లు సైతం వేంకటేశ్వరస్వామి జోలికి రాలేదని అన్నారు. వైఎస్సార్సీపీ వాళ్లు దేవుడితోనే పెట్టుకున్నారని మండిపడ్డారు. 2022లోనే కల్తీ నిర్ధారణ అయినా ఎందుకు నివేదికను తొక్కిపెట్టారని నిలదీశారు. దేవుడంటే లెక్కలేని తనమని అనుకోవాలా విశ్వాసం ఉండే భక్తుల మనోభావాలను దెబ్బతీయాలనేది మీ లక్ష్యమా అని ప్రశ్నించారు. దేవునికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉందని, అపవిత్రత జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారన్నారు. ఇది దేవుని కార్యక్రమంగా తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. వెంకన్న స్వామి లడ్డూ మాదిరిగా తయారు చేయాలని చూస్తే ఎక్కడా సాధ్యం కాలేదని, అంతటి పవిత్రత ఉన్న తిరుమల లడ్డూ తినాలంటేనే భయపడే పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. తాను ముఖ్యమంత్రి కాగానే తిరుమల మొదలుపెట్టినట్లు తెలిపారు. పొరపాటు జరుగుతోందని నమూనాలను పరీక్షలకు పంపినట్లు స్పష్టం చేశారు. ఎన్డీడీబీ నివేదికలోని అంశాన్నే తాను ప్రస్తావించినట్లు వెల్లడించారు. దేవుని పవిత్రత దెబ్బతీయడం మహాపాపం కాదా అని అన్నారు. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదన్న సీఎం, బ్రిటీష్ వాళ్లు కూడా వెంకన్నస్వామి జోలికి రాలేదని ఇంకా అభివృద్ధి చేశారని తెలిపారు. తప్పు చేసి దాని నుంచి ప్రజలను దృష్టి మరల్చేందుకు మాపైనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఒక నివేదిక పంపిందని, దోషులను అన్నివిధాలుగా శిక్షిస్తామన్నారు. ఏకసభ్య కమిషన్ వేసి అన్ని పరిశీలిస్తామని, అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తామని స్పష్టం చేశారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే మీ ఆటలు సాగవని హెచ్చరించారు. దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. అన్ని ఆధారాలు ప్రజల ముందు ఉంచుతామని చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ తప్పును ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు. మహాపాపం చేసిన వ్యక్తులను శిక్షించాల్సిందేనని చంద్రబాబు వెల్లడించారు.

## బీజేపీని గెలిపిస్తే రూ.500 కోట్లు తీసుకొస్తాం

తెలంగాణలోని గ్రామపంచాయతీలకు కేంద్రం నుంచి రూ.259 కోట్ల నిధులు తీసుకువచ్చామని బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కిషన్ రెడ్డి, తాను నిరంతరం సంప్రదింపులు జరిపి ఈ నిధులు తెచ్చామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలతో సరిపెట్టదని, కిందిస్థాయి వరకు నిధులు చేరుతాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నిధులు ఇంతటితో ఆగవని, దశలవారీగా వస్తూనే ఉంటాయని అన్నారు. అభివృద్ధి చేసే పార్టీలకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలి

ఏపీలో విమానాశ్రయాలు ఉన్నాయి కానీ తెలంగాణలో ఎందుకు లేవని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు అయిందని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా, తెలంగాణ నుంచే డబ్బులు వెళుతున్నాయని ఆరోపించారు. తెలంగాణను కాపాడుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు ఉన్న విషయం తెలిసిందే.

## హన్మకొండలో మేడారం హుండీల లెక్కింపు ప్రారంభం

జాతర అనంతరం మరికొన్నిరోజులు మేడారంను భక్తులు సందర్శిస్తారు. ఈ మహా జాతర హుండీలను హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. ఈరోజు మంత్రి కొండా సురేఖ కొబ్బరికాయ కొట్టి లెక్కింపును ప్రారంభించారు. మేడారం జాతరకు తరలి వచ్చిన భక్తులు అమ్మవార్లకు కానుకలు సమర్పించుకున్నారు. క్రితంసారి మేడారం జాతరకు రూ.13 కోట్ల ఆదాయం సమకూరింది.

## బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు..

# అసెంబ్లీలో మమతా బెనర్జీ కీలక ప్రకటన

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో బంగ్లాదేశ్‌తో సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. అయితే అంతకంటే ముందు బీఎస్ఎఫ్ అధికార పరిధిని 15 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్లకు పెంచుతూ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సరిహద్దులో కంచె ఏర్పాటును అడ్డుకుంటోందని కేంద్రం, బీజేపీ నేతలు చేసిన ఆరోపణలను ఆమె కొట్టిపారేశారు. బీఎస్ఎఫ్‌తో సహా అన్ని కేంద్ర సంస్థలు, ఏజెన్సీలకు ఇప్పటికే భూమిని అందించామని తెలిపారు. దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మమతా బెనర్జీ అన్నారు. కంచె విషయంలో భూమి అనేది సమస్య కానే కాదని అన్నారు. ఎంత భూమి అవసరమైతే అంత కేటాయిస్తామని, కానీ బీఎస్ఎఫ్ అధికార పరిధిపై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. కంచె విషయంలో కొన్ని వాస్తవాలనే బీజేపీ ప్రజల ముందు ఉంచుతోందని ఆరోపించారు. రాష్ట్రం ఇప్పటికే ఎంత భూమిని ఇచ్చిందనే వివరాలను కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్‌లో చొరబాట్లు ముప్పుగా పరిణమించాయని, కంచె కోసం భూమి కోరుతూ కేంద్రం పలుమార్లు లేఖలు రాసినా ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదని ప్రతిపక్ష నేత సువెందు అధికారి ఆరోపించారు. అయితే చొరబాట్లపై సాక్ష్యాలను చూపించాలని మమతా బెనర్జీ సవాల్ చేశారు. కంచె కోసం ఇప్పటికే కేటాయించిన భూమిలో ముందుగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

## బొగ్గు గనిలో పేలుడు...10 మంది మృత్యువాత

వలస కార్మికులుగా అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకరిని కటిగొరా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటన గురించి తెలియగానే మేఘాలయ పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గనిలోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మేఘాలయలో తరచూ జరుగుతున్న చట్టవిరుద్ధమైన 'ర్యాట్-హోల్' మైనింగ్ వల్లే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభమైంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

# చెన్నైలో బర్డ్ ఫ్లూ కలకలం

నగరాన్ని హై అలర్ట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రంగంలోకి దిగి, వ్యాధి నివారణ చర్యలను ముమ్మరం చేయాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇటీవలి రోజుల్లో నగరంలోని అడయార్, గాంధీ నగర్, పల్లికరనై, వేలచ్చేరి, ఈస్ట్ కోస్ట్ రోడ్, ఓల్డ్ మహాబలిపురం రోడ్ వంటి పలు ప్రాంతాల్లో కాకులు పెద్ద సంఖ్యలో చనిపోయి కనిపించాయి. సమాచారం అందుకున్న కాంచీపురం యానిమల్ డిసీజ్ ఇన్వెస్టిగేషన్ బృందం గత నెలలో మరణించిన కాకుల నుంచి శాంపిళ్లను సేకరించి భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ డిసీజ్ కంట్రోల్‌కు పంపింది. పరీక్షల అనంతరం కాకుల మృతికి బర్డ్ ఫ్లూనే కారణమని నివేదికలు స్పష్టం చేశాయి. ఈ వైరస్ ఇతర జంతువులకు, అరుదుగా మనుషులకు కూడా సోకే ప్రమాదం ఉండటంతో కేంద్ర పశువైద్య పరిశోధన సంస్థ తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది. నిఘాను పెంచాలని, ప్రభావిత ప్రాంతాల్లో పక్షుల కదలికలపై ఆంక్షలు విధించాలని సూచించింది. పశుసంవర్ధక శాఖ కూడా ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. ఎక్కడైనా పక్షులు చనిపోయి కనిపిస్తే వెంటనే అధికారులకు

# క్షమాపణ అడగకుండా ఎదురుదాడి - భగవంతుడి ముందు మోకరిల్లే వరకు వదలం

మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టమని ఆయన హెచ్చరించారు. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంపై ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై కూటమి నేతలు సమావేశమై చర్చించారు. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరమని అన్నారు. 2022లోనే కల్తీ నిర్ధారణ అయినా ఆయోధ్యకు కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారని ఆరోపించారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని హితవు పలికారు. అన్ని నివేదికలు ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయన్నారు.

భగవంతుడి ముందు మోకరిల్లే వరకు వదలం: పవన్‌కల్యాణ్

ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పిందన్నారు. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నామని తెలిపారు. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నామన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే వాస్తవాలు బయటపెడుతున్నామని తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో పెద్ద



ఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఏ చర్య లేదని పవన్‌కల్యాణ్ విమర్శించారు.

వాళ్లకే వాళ్లు క్లీన్ చిట్ !: కల్తీ లడ్డూ వ్యవహారంలో సాక్షి పేపర్ రిపోర్ట్ ఆధారంగా తమకు తామే వైఎస్సార్సీపీ క్లీన్ చిట్ ఇచ్చుకోవటం దుర్మార్గమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ధ్వజమెత్తారు. అన్యమతస్థుల ప్రాబల్యం పెంచి దానిని ఓటు బ్యాంకుగా మార్చుకునే కుట్రకు వైఎస్సార్సీపీ తెరలేపిందని ఆయన ఆరోపించారు. అన్యమతస్థుల ప్రాబల్యం వైఎస్సార్సీపీ పెంచే కుట్రలను రాజీలేకుండా కూటమి ప్రభుత్వం అడ్డుకుంటోందని తెలిపారు. సింథటిక్ నెయ్యితో రూ. 250 కోట్లు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అన్ని దేవాలయాల పవిత్రతను కాపాడటంతోపాటు హైందవుల మనోభావాలు దెబ్బతినకుండా ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రజల విశ్వాసం కాపాడేందుకు కలసి కట్టుగా పోరాడతామని మాధవ్ స్పష్టంచేశారు. తెలిసినా కల్తీ కొనసాగించారు: తిరుమల లడ్డూ కల్తీ గత పాలకులు తెలిసి చేసిన నేరమని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. 2022లో వైసీపీ హయాంలోనే సీఎఫ్టీఆర్ఐ నివేదిక లడ్డూలో కల్తీ జరుగుతోందని నిర్ధారించినా నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నివేదికను తొక్కి పెట్టి కల్తీని 2024 వరకూ కొనసాగించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పరీక్ష చేయించిన ఎన్డీడీబీ ల్యాబ్ లడ్డూ కల్తీపై ఎలాంటి నివేదిక ఇచ్చిందో ఆ తరహా నివేదికే సీఎఫ్టీఆర్ఐ సంస్థ 2022లోనే వైసీపీ ప్రభుత్వానికి ఇచ్చిందని గుర్తు చేశారు. నెయ్యి అని పిలవబడే రసాయన పదార్థం తయారు చేశారు తప్ప నెయ్యే లేదన్నది నివేదికల్లో తేలిందని వెల్లడించారు. 2019లో నెయ్యి కొనుగోలు టెండర్లలో ఉన్న నిబంధనలను వైసీపీ ప్రభుత్వం సడలించటంతోనే కల్తీకి బీజం పడిందని మంత్రి వివరించారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసే విధానానికి ఊతమిచ్చేలా నిబంధనలు మార్చేశారన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న నెయ్యి టెండర్లలో పాల్గొనే సంస్థలతో ఆర్థిక లావాదేవీల చర్చలు జరిపారని అన్నారు. కోట్లాది మంది వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలతో ముడిపడిఉన్న వాస్తవాలు ప్రజల ముందు పెడుతున్నామని తెలిపారు. పవిత్రమైన శ్రీవారి లడ్డూ నాణ్యతపై గత ప్రభుత్వ హయాంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆర్గానిక్ నెయ్యి వల్ల లడ్డూ అలానే ఉంటుందని మభ్యపెట్టారని దుయ్యబట్టారు.

# రోజుకో ఊరిలో - రాత్రివేళలో వేటాడుతున్న పెద్దపులి

మొదటి పేజి తరువాయి

అమరావతి : తూర్పుగోదావరి జిల్లాలో మాటు వేసిన పెద్దపులి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. రోజుకో ఊరిలో సంచరిస్తూ రాత్రివేళల్లో వేటాడుతూ, ఉదయం పూట సేద తీరుతోంది. గ్రామాల్లోని పశువులపై పెద్దపులి పంజా విసురుతోంది. పుణ్యక్షేత్రం గ్రామంలోని పామాయిల్ తోటలో ఆవును చంపిన పెద్దపులి, జి.ఎర్రంపాలెంలోని 3 ఆవులను మింగేసి మరో మూగజీవిని తీవ్రంగా గాయపరిచింది. పులిని పట్టుకునేందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసినా చిక్కడం లేదు. హడలెత్తిస్తున్న పెద్దపులిని మత్తుమందు ఇచ్చి బంధించేందుకు అధికారులు యత్నిస్తున్నారు. థర్మల్ డ్రోన్స్ ద్వారా పులిజాడ: ఎర్రంపాలెంలో కలెక్టర్, ఎస్పీ, అటవీశాఖ అధికారుల పర్యటించారు. థర్మల్ డ్రోన్స్ ద్వారా పులిజాడ గుర్తించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ కీర్తి తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పులి కదలికలపై విశ్లేషణ జరుగుతుందని ఆమె అన్నారు. పులి మళ్లీ ఇదే ప్రాంతానికి వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని ఆమె పేర్కొన్నారు. రాత్రిపూట ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ, పోలీసులకు సమాచారం ఇవ్వాలని పులిని పట్టకోవడానికి ప్రజల సహకారమే అత్యంత కీలకమని కలెక్టర్ కీర్తి అన్నారు. రోజుకో ఊరిలో - రాత్రివేళలో వేటాడుతున్న పెద్దపులి - భయాందోళనలో జనం పుణే నుంచి రెస్క్యూ బృందం: అంతేకాకుండా పెద్దపులిని పట్టుకునేందుకు పూర్తి సాంకేతికతను వినియోగిస్తున్నామని రాజమహేంద్రవరం సీసీఎఫ్ బీఎన్ఎన్ మూర్తి తెలిపారు. ప్రజలు పెద్దపులి ప్రశాంతతకు భంగం కలిగించవద్దని విజ్ఞప్తి చేశారు. రాజానగరం మండలం జి. ఎర్రంపాలెంలో పెద్దపులి ఆవు దూడలను చంపేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. పులికి మత్తు ఇచ్చి సురక్షితంగా పట్టుకునేందుకు జాతీయ పులుల సంరక్షణ అథారిటీ నుంచి అన్ని అనుమతులు తీసుకున్నామని తెలిపారు. పూణే నుంచి రెస్క్యూ చారిటబుల్ ట్రస్ట్ సంబంధించిన ఐదుగురు సభ్యుల బృందం జీరంపాలెం చేరుకుంది. అటవీ అధికారులతో కలిసి బృందం సభ్యులు ఘటన స్థలిని పరిశీలించారు. 'గత మూడు, నాలుగు రోజుల నుంచి పెద్దపులి రాజమహేంద్రవరం చుట్టు పక్కల వివిధ ప్రాంతాల్లో తిరుగుతుంది. దాని వయసు సుమారు 3 సంవత్సరాలు ఉంటుంది. ఆ పెద్దపులి ఇప్పటివరకు మనుషుల మీద ఎలాంటి దాడికి పాల్పడలేదు. కానీ రాత్రి వేళల్లో పశువులను చంపుతుంది. సంబంధిత శాఖల అనుమతులతో పులిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టాం. సాంకేతికత ఆధారంగా దాని ఉనికి తెలుసుకునేందుకు ఏర్పాట్లు చేశాం. వీలైనంత త్వరగా పులిని పట్టుకుని జాగ్రత్తగా సంరక్షణా కేంద్రానికి తరలిస్తాం. దాని కోసం గ్రామస్థులంతా సహకరించాలి

# భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు పెద్ద దేశాలు ఆసక్తి'

మొదటి పేజి తరువాయి

'గతంలో భారత్‌తో ఒప్పందానికి దేశాలు ముందుకొచ్చేవి కాదు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. అభివృద్ధి చెందిన దేశాలు వృద్ధి చెందుతున్న దేశాలతోనే ఒప్పందం చేసుకుంటాయి. సీఎంగా ఉన్నప్పుడు వైబ్రంట్ గుజరాత్ ద్వారా సంస్కరణలు చేపట్టాను. తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ మంత్రంతో దూసుకెళ్తున్నాం. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించాం. కాంగ్రెస్ పాలనలో భారత్‌ను సర్వ నాశనం చేశారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌పై భారత్ దూసుకెళ్తోంది. భారత్ ఎంఎస్ఎంఈలు ప్రపంచ దేశాల విశ్వాసం చూరగొంటున్నాయి. ప్రపంచ దేశాలతో పోటీపడేందుకు భారత్ పూర్తి సిద్ధంగా ఉంది. నమ్మకమైన మిత్రదేశంగా భారత్‌ను ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. ఆర్థికంగా వృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్ వృద్ధిరేటు ఎక్కువ. అమెరికాతో ట్రేడ్ డీల్ తర్వాత భారత్ బలం మరింత పెరిగింది. అమెరికాతో ఒప్పందంతో మన యువతకు అధిక ప్రయోజనం. మన యువతను ప్రపంచ దేశాలన్నీ స్వాగతిస్తున్నాయి."

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

బంగాల్ ప్రభుత్వంపై ప్రధాని మోదీ మండిపాటు

అటు బంగాల్ ప్రభుత్వంపై రాజ్యసభలో ప్రధాని మోదీ మండిపడ్డారు. అక్రమార్కులను రక్షించేందుకు బంగాల్ కోర్టును ఆశ్రయిస్తోందని దుయ్యబట్టారు. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను పంపిస్తున్నాయని, బంగాల్‌లో మాత్రం అక్రమ వలసదారులను రక్షించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. "కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, లెఫ్ట్ పార్టీలు ఎవరికి మద్దతిస్తున్నాయి? యూపీఏ పాలనలో సగం మంది ప్రజలకు బ్యాంకులు తెలియదు. మేం వచ్చాక పేదవర్గాలకూ బ్యాంకు ఖాతాలు ఇచ్చాం. బ్యాంకింగ్ వ్యవస్థలో అనేక సంస్కరణలు తెచ్చాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా యువత స్వయం ఉపాధి పొందుతున్నారు. ముద్ర యోజన ద్వారా రూ.30 లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10 కోట్ల మంది స్వయంసహాయ సంఘాల మహిళలు లబ్ధి పొందారు. బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వరంగ సంస్థలకు అండగా నిలిచాం. ఎల్ఐసీ, ఎస్‌బీఐ, హెచ్ఏఎల్‌కు మద్దతుగా నిలబడ్డాం." అని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచంలో భారత పరపతి పెరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదని, వికసిత్ భారత్ లక్ష్యంగా భారత్ సాగుతోందన్నారు. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతోందని, భారత్‌లో మాత్రం యువత జనాభా అధికంగా ఉందని చెప్పారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదని మోదీ అన్నారు. "రైతుల జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. దేశ ప్రగతి సాధనలో వెనక్కి చూడబోం. ముందుకే మా అడుగులు. వచ్చే పాతికేళ్ల సమయం దేశానికి చాలా కీలకం. మన యువతలో సంకల్పం, సామర్థ్యం ఉన్నాయి. యువత ఆశలు, ఆకాంక్షలు తీర్చేందుకు అనేక చర్యలు చేపట్టాం. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా బలం పుంజుకుంటుంది. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతున్నాం. భారత్ ప్రతి రంగంలో ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తోంది. ఇటీవల మనదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. అన్ని వర్గాల్లో మార్పు కనిపిస్తోంది. దేశం సరైన మార్గంలో, వేగంగా పురోగమిస్తోంది. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఎన్డీఏ హయాంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుంది."

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

రాజ్యసభ నుంచి వాకౌట్ చేసిన విపక్ష సభ్యులు

మరోవైపు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై ప్రధాని ప్రసంగిస్తుండగా విపక్ష సభ్యుల నినాదాలు చేశారు. దేశంలో నియంతృత్వం నడవదని, విపక్ష నేతను మాట్లాడనివ్వాలంటూ విపక్ష సభ్యుల నినాదాలు చేశారు. ఇలా విపక్ష సభ్యుల నిరసనల మధ్యే ప్రధాని మోదీ ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ క్రమంలోనే ఖర్గే తన వయసు రీత్యా కూర్చుని నిరసన తెలిపితే బాగుంటుందని మోదీ అభిప్రాయపడ్డారు.

# ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానానికి ఆమోదం

మొదటి పేజి తరువాయి

మోదీ మాట్లాడకుండానే సభ వాయిదా పడింది. లోక్‌సభలో బుధవారం ఉదయం 11గంటలకు సభ సమావేశం కాగానే స్పీకర్ ఓంబిర్లా ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టగా విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంసహా వివిధ అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో స్పీకర్ మధ్యాహ్నం 12గంటల వరకు సభను వాయిదావేశారు. ఆ తర్వాత మళ్లీ సమావేశమైనా ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. విపక్ష సభ్యుల నినాదాల మధ్యనే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఓ ప్రకటన చేశారు. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2గంటల వరకు వాయిదా పడింది. ఆ తర్వాత తిరిగి సమావేశం కాగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. దీంతో ప్యానల్ స్పీకర్ టి.కృష్ణప్రసాద్ సాయంత్రం 5 గంటల వరకు వాయిదావేశారు. ఆ తర్వాత మళ్లీ సమావేశమైనా విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించటంతో ప్యానల్ స్పీకర్ సభను రేపటికి వాయిదావేశారు. ఫలితంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ప్రధాని నరేంద్రమోదీ సమాధానం చెప్పలేకపోయారు.



మహిళా ఎంపీలే అస్త్రంగా?

లోక్‌సభ వర్గాలు వెల్లడించిన విషయాలు విస్తుగొలుపుతున్నాయి. "సభలో ప్రధాని మోదీని చుట్టుముట్టి దాడి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పక్కా ప్లాన్ చేసింది. ఇందుకోసం మహిళా ఎంపీలను ముందుంచినట్లు సమాచారం. వారు బ్యానర్లతో మోదీ స్థానం వద్దకు వెళ్లి ఆయన్ను చుట్టుముట్టాలని చూశారు. ప్రసంగించేందుకు మోదీ అందుబాటులోనే ఉన్నప్పటికీ, ఈ కుట్ర గురించి సమాచారం రావడంతో స్పీకర్ అప్రమత్తమయ్యారు. వెంటనే సభను వాయిదా వేయాలని నిర్ణయించారు" అని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. నిన్న అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ విపక్ష మహిళా ఎంపీలు ప్రధాని సీటు దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించిన సంగతి తెలిసిందే.

**2004 తర్వాత ఇదే తొలిసారి**

సాధారణంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని సమాధానం ఇస్తారు. కానీ ఈసారి ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానాన్ని ఆమోదించారు. ఇలా జరగడం 2004 తర్వాత ఇదే తొలిసారి. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కూడా విపక్షాల ఆందోళన వల్ల మాట్లాడలేకపోయారు. అప్పుడు విపక్షంలో ఉన్న బీజేపీ అడ్డుకోగా, మన్మోహన్ సింగ్ ప్రసంగించకుండానే ఓటింగ్‌ను కోరారు. ఇప్పుడు రాజ్యాంగ నిపుణుడు పి.డి.టి. ఆచారి కూడా దీనిని "అనూహ్య పరిణామం"గా అభివర్ణించారు.

**సభలో నిరసనలు**

గురువారం సభ ప్రారంభం నుంచే గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లారు. ప్రధాని మోదీ ఫొటోతో ఉన్న పోస్టర్లను ప్రదర్శించారు. వాటిపై 'నరేంద్ర-సరండర్' అనే నినాదాలు రాసి ఉన్నాయి. ఇండియా కూటమి ఎంపీలంతా ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరో అంశాన్ని లేవనెత్తారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎం.ఎం. నరవణె రాసిన పుస్తకం గురించి రాహుల్ ప్రస్తావించారు. లద్దాఖ్ సరిహద్దు ఘర్షణల విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ స్పీకర్ అనుమతించకపోవడంతో ఆందోళన తీవ్రమైంది.

# మూడు ప్రదేశాలు

జీవితం గురించి తెలుసుకోవడానికి మనం రకరకాల మార్గాలు వెతుక్కుంటాం. పెద్దల మాటలు వింటాం. పుస్తకాలు చదువుతాం. కొందరు అవేవీ పట్టించుకోకుండా జీవితం జీవిస్తేనే అర్థమవుతుంది అనీ అనుకుంటారు. ఎవరి పద్ధతి వారిదైనప్పటికీ జీవితం అంటే ఏంటో పూర్తిగా తెలియాలంటే ఈ మూడు ప్రదేశాలకు వెళ్లి చూడాలి... అంటూ సోషల్ మీడియాలో చిన్న సందేశం ఒకటి తిరుగుతోంది. ఆస్పత్రి, జైలు, శ్మశానాలే ఆ ప్రదేశాలని చెప్పే ఆ సందేశంలో నిజముందా? ఉంటే ఎందుకలా..? ఆ మూడూ ఏం చెబుతాయీ అంటే... అనారోగ్యానికి పేదా గొప్పా తేడా ఉండదు. డబ్బున్నవాళ్లు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోవచ్చు. పేదవాళ్లు ప్రభుత్వ ఆస్పత్రులనే ఆశ్రయించాల్సి రావొచ్చు. కానీ అనారోగ్యం తాలూకు బాధ ఇద్దరికీ ఒకటే. దానినుంచి బయటపడాలన్న కోరిక ఒకరికి ఎక్కువ ఒకరికి తక్కువ ఉండదు.. ఆస్పత్రిలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడేవారిని చూసినప్పుడు మన ఆస్తి, అంతస్తు, హోదా, జాతి, కులం, మతం, ప్రాంతం... ఇవేవీ అక్కడ పనిచేయవని ఆరోగ్యం ముందు అన్నీ బలాదూర్ అనీ అర్థమవుతుంది. జైలు బతుకుల గురించి సాధారణంగా ఎవరూ ఆలోచించరు. ఆఖరికి క్రూర నేరాలు చేసే వ్యక్తులు కూడా తాము పట్టుబడకుండా తప్పించుకోగలం అనుకుంటారే




తప్ప దొరికిపోతే జైలు జీవితం అనుభవించాల్సి వస్తుందన్న ఆలోచన ఉండదు. ఉంటే ఎవరూ నేరాలే చేయరు. క్షణికావేశంలో చేసినా, కుట్రపన్ని పథకం ప్రకారం చేసినా నేరం నేరమే. ఒకసారి జైలుకు వెళ్లివచ్చిన వారి జీవితం అంతకుముందులా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండదు. సమాజం వారికి విలువ ఇవ్వదు. డబ్బుకో హోదాకో భయపడి ఎదురుగా ఏమీ అనకపోయినా వెనకాల వెక్కిరించక మానదు. వారు కూడా బయటికి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా లోలోపల అవమానంతో కుంగిపోతూనే ఉంటారు. జైలుకెళ్లాలంటే హత్యలూ దోపిడీలే చేయక్కరలేదు. ఇవాళా రేపూ ఆర్థిక నేరాలతో కటకటాల పాలవుతున్నవారూ ఎక్కువే. అత్యాశకు పోయి అవినీతికి పాల్పడి ఆ తరవాత జైలు ఊచలు లెక్కబెట్టుకునేవారికి కొదవలేని సమాజం మనది. ఒకసారి ఆ కారాగారానికి వెళ్లి చూస్తే... ఆస్పత్రిలాగే అక్కడా అందరూ సమానంగా శిక్ష అనుభవిస్తూ కనిపిస్తారు. పేరూ హోదా అన్నీ పోయి ఒక సంఖ్యగా మిగులుతారు. ఇక, 'శ్మశానవాటి'లో మహాకవి జాషువా అన్నట్లు, రుద్రభూమికీ ఎటువంటి భేదభావం ఉండదు. ధనవంతుడైనా, పేదవాడైనా అందరూ చివరికి ఒకే నేలలో కలిసిపోతారు. మిగిలేది చేసిన మంచీ చెడూ మాత్రమే. గాలీ నీరూ భూమీ అగ్నీ... అన్నీ ప్రాణులన్నింటినీ సమానంగా చూస్తున్నాయి. మనుషులెందుకు తమ తోటి వారిని సమానంగా చూడరు? అనారోగ్యంలో, కష్టాల్లో, ఆఖరికి చనిపోయినప్పుడు కూడా అక్కరకు రాని విషయాలను పట్టుకుని మనిషి జీవితకాలమంతా తాపత్రయపడుతుంటాడు. ఆ సత్యం తెలుసుకోవాలంటే ఈ మూడు ప్రాంతాలనూ ఒకసారి చూసిరాక తప్పదు!

# పోలికపాడు గ్రామంలో ఆయిల్ ఫామ్ చెట్టు దగ్ధం

### ఆయిల్ ఫామ్ ఉన్న కంచె ధ్వంసం

### అజాగ్రత్తకు కారణమైన మంద వెంకట్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి





**విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల పరిధిలోని పోలికే పాడు గ్రామానికి చెందిన రైతు మంద తిరుపతిరెడ్డి తన వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ గత నాలుగు సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గత రెండు మూడు రోజుల క్రితం పక్క రైతు మంద వెంకటరెడ్డి గట్టుపై ఉన్న చెత్తను అంటించగా చెత్త కాలుతూ పోయి మంద తిరుపతి రెడ్డికి చెందిన ఆయిల్ పంప్చెట్టు దగ్ధమైనది అని రైతు వాపోయాడు ఆ జాగ్రత్త గా చెత్త అర్టిస్తూ ఆయిల్ ఫామ్ చెట్టు దగ్నానికి కారణమైన మంద వెంకటరెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గోపాల్పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# అభివృద్ధి కావాలంటే కుట్టు మిషన్ పై ఓటు వేసి గెలిపించండి

### 6వ వార్డు అభ్యర్థి జెలముని మాధవి రవీందర్ ముదిరాజ్.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 6వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న జెలముని మాధవి రవీందర్ ముదిరాజ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి వార్డు అభివృద్ధికి పాల్పడవలసిందిగా వార్డు ప్రజలను కోరారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 6వ వార్డులో ఇంటింటికి ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరిని పలకరించి ఓట్లు అడిగారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ... గత 25 సంవత్సరాల నుండి ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశాను అన్నారు. గతంలో మా తల్లి ఈ వార్డు మెంబర్ ఉన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా ఈ వార్డు సభ్యుడిగా మీ వార్డులోని నివాసం ఉంటూ ప్రజా సమస్యలపై అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 6వ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని, రోడ్లు గాని, అండర్ డ్రైనేజీ వ్యవస్థ, సరిగ్గా లేదని, మంచినీటి వ్యవస్థ కూడా బాగాలేక ఎండాకాలంలో ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో మా అమ్మగారు వార్డ్ నెంబర్ గా ఉన్నప్పుడు రోడ్లు, కరెంటు స్తంభాలు గాని వివిధ అభివృద్ధి పనులు చేశాం. ఇప్పుడు కూడా మమ్మల్ని అదే పెద్ద మనసుతో గెలిపిస్తే ఇక్కడున్న రోడ్లు గాని, వాటర్ సిస్టం గాని ఒక పద్ధతి ప్రకారం ప్రణాళికతో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ 11వ తేదీన మీ అమూల్యమైన ఓటును కుట్టు మిషన్ పై వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు సభ్యులను కోరారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి..



**విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి :** వనపర్తి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ జు.ఇ గా గురువారం బాధ్యతలు చేపట్టిన ఎండి సిరాజుద్దీన్ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. వనపర్తి లోనే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఎం.డి సిరాజుద్దీన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురు కార్యాలయంలోని వివిధ అంశాల గురించి చర్చించారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఎం.డీ సిరాజుద్దీన్ అహ్మద్



**విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి :** ఎస్సీ కార్పొరేషన్ వనపర్తి జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పనిచేస్తున్న మల్లికార్జున్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వనపర్తి లోని ఇదే కార్యాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా పనిచేస్తున్న ఎండీ సిరాజుద్దీన్ అహ్మద్ నియమితులయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీగా అదనపు బాధ్యతలను సిరాజుద్దీన్కు అప్పగించారు. తనకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని అన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లిలో శ్రీ పాండురంగ భజన మందిరం నూతన భవన నిర్మాణానికి శ్రీకారం





**విజేత, హైదరాబాద్ బ్యూరో :** కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఓల్డ్ బోయిన్పల్లిలోని మాల బస్తిలో ఉన్న పాండురంగ భజన మందిరం నూతన భవన నిర్మాణానికి గురువారం శ్రీకారం చుట్టారు. 1952 సంవత్సరంలో నిర్మించబడిన ఈ భజన మందిరానికి ఆధునిక సౌకర్యాలతో కొత్త భవనం నిర్మించేందుకు రూ.25 లక్షల నిధులు మంజూరు చేయబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, జిహెచ్ఎంసి ఏఈ సౌందర్యతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులకు ప్రారంభం పలికారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రి యాదగిరి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

### స్పీకర్ సహకారంతో 8వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ మల్లయ్య



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ మల్లయ్య అన్నారు. గురువారం 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్పీకర్ సహకారంతో వార్డుకు అధిక నిధులు తీసుకువచ్చి 8వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు వచ్చే విధంగా చూస్తానని అన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. 8వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ, పనులు పూర్తి చేస్తానని తెలిపారు. గ్రామంలో వీధి దీపాలు, రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు. మీ కుటుంబంలో ఒకరిగా మలుచుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

### గ్రామంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు పూర్తిచేస్తా

### నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిని

### బిఆర్ఎస్ పార్టీ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గడ్డ మీద పాండు



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి ఆశీర్వదించాలని 8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గడ్డమీద పాండు ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. గురువారం బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గడ్డమీద పాండు మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుమ్మర్ పల్లి గోపాల్ ముదిరాజ్ తో కలిసి వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో గడపగడపకు తిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తానని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు రైతు బంధు, రైతు బీమా లాంటి అనేక పథకాలు వచ్చేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన అభివృద్ధికి నోచుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మీ సేవకుడిలా పనిచేస్తానని అన్నారు. మాజీ కౌన్సిలర్ కుమ్మరి పల్లి గోపాల్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 7వ వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యం

### కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరుస్తా

### మోడీ పాలనలో దేశం సురక్షితం

### చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా

### బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి కొప్పుల సత్యనారాయణ రెడ్డి



**విజేతవికారాబాద్, ప్రతినిధి :** వార్డు అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని 7వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి కొప్పుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని పేదవారికి అందేలా నా శాయ శక్తుల కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వంలో ఒక్క అసాంఘిక సంఘటన జరిగిన సందర్భం లేదని ఆయన గుర్తు చేశారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి అత్యధిక నిధులు తెస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఫార్మేషన్ రోడ్లు నిర్మాణం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పింఛన్లు నూతన రేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. వార్డు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని ఆయన వెల్లడించారు. నేను ఆశతో రావడం లేదని ఆశయంతో వస్తున్నానని ఆయన అన్నారు. మీ కుటుంబ సభ్యులలో ఒకనిగా భావించి నన్ను ఆదరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బోర్డు విలీనం కోసం ఢిల్లీలో ధర్నాకు సిద్ధం - నేతల నాటకాలపై జనతా కాంగ్రెస్ ఆగ్రహం





**విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ బోర్డు విలీనం అంశంపై అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేపడతామని జనతా కాంగ్రెస్ నేషనల్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, ప్రతి నెల "ప్రజా దర్బార్" నిర్వహించి సమస్యలను స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని ప్రకటించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో జనతా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సర్వేందర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర యాత్ర చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా అడుగులు వేస్తామని చెప్పారు. కంటోన్మెంట్ విలీనం అంశంపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం ఎబెల్ విమర్శించారు. ఎమ్మెల్యే చేపట్టిన నిరసనకు స్పష్టమైన లక్ష్యం లేకపోవడంతోనే అది మధ్యలో ఆగిపోయిందన్నారు. గతంలోనే లక్ష సంతకాల సేకరణ చేసి కేంద్ర రక్షణ శాఖకు పంపినట్లు పేర్కొన్నారు. బీజేపీ నేతల వ్యాఖ్యలను ఖండిస్తూ, కంటోన్మెంట్ బోర్డు వద్ద బడ్జెట్ ఉందా? ఉంటే ప్రతి వార్డుకు ఎంత ఖర్చు చేస్తున్నారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన రూ.1200 కోట్ల నిధులు ఎందుకు రాలేదో చెప్పాలన్నారు. బోర్డు పరిధిలోని బీ-3, బీ-4 భూముల విషయంలో అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై అక్రమ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సామాన్యుల ఇళ్లపై మాత్రం కఠిన చర్యలు తీసుకుంటూ కూల్చివేతలు జరుపుతున్నారని విమర్శించారు. బడా బాబులకు వర్తించని నియమాలు పేదలకు ఎందుకు వర్తిస్తున్నాయో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బోర్డు విలీనం కోసం అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేపట్టేందుకు వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనతా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ ఎన్. అశోక్ కుమార్ ముదిరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్ ముదిరాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు కీజర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రతాప్, అరుణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 6వ వార్డులో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

### మద్దులగడ్డ తండా ఒందూరు తండాలను అభివృద్ధి చేస్తాం

### రెండు తండాలకు నీటి సౌకర్యం కల్పిస్తాం

### తండాలలో ఎస్టీ కమిటీ హాల్ భవనం నిర్మిస్తాం

### 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నేనావత్ జమునాబాయి కిషన్ నాయక్



**విజేతవికారాబాద్, ప్రతినిధి :** గత ప్రభుత్వ పాలన కాలంలో వెంకటాపూర్ తండా అభివృద్ధికి నోచుకోలేదని 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నేనావత్ జమునాబాయి కిషన్ నాయక్ మండిపడ్డారు. మద్దులగడ్డ తండా ఒందూరు తండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని ఆమె ధ్వజమెత్తారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 6వ వార్డుకు చెందిన వెంకటాపూర్ తండా, మద్దులగడ్డ తండా, ఒందూరు తండాల ప్రజలను సమావేశపరిచి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో 6వ వార్డు అభివృద్ధికి అత్యధిక నిధులు తెస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తండాలలో అభివృద్ధి చేయాల్సిన పనుల గురించి గిరిజన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మద్దుల గడ్డ తండా ఒందూరు తండాలలో ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఓపెన్ సైడ్ డ్రైనేజీ ఎస్టీ కమిటీ హాల్ నిర్మాణం చేపడతానని ఆమె స్పష్టం చేశారు. తండా ప్రజలకు తాగునీటి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. 6వ వార్డులో వెంకటాపూర్ తండా మద్దుల గడ్డ తండా ఒందూరు తండా వెంకటాపూర్ కాలనీ పిసి సూర్యప్రకాష్ టౌన్షిప్ వెంకటసాయి కాలనీ ఎన్నేపల్లి కేబిఎన్ కాలనీ లు వస్తాయని ఆమె పేర్కొన్నారు. 6వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఆమె స్పష్టం చేశారు. ప్రచార కార్యక్రమంలో నేనావత్ పరశురాం నాయక్ కేతావత్ రమేష్ నాయక్ 6వ వార్డు గ్రామ పెద్దలు వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

### 5వ వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యం

### కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరుస్తా

### చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా

### బిజెపి పార్టీ 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వి స్రవంతి శ్యామ్ రెడ్డి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు వేసి ఆశీర్వదించాలని 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వి స్రవంతి శ్యామ్ రెడ్డి అన్నారు.వార్డు అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని పేదవారికి అందేలా నా శాయ శక్తుల కృషి చేస్తానని అమె స్పష్టం చేశారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి అత్యధిక నిధులు తెస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఫార్మేషన్ రోడ్లు నిర్మాణం చేస్తానని స్పష్టం చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పింఛన్లు నూతన రేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. వార్డు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని వెల్లడించారు. నేను ఆశతో రావడం లేదని ఆశయంతో వస్తున్నానని ఆమె అన్నారు. మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా భావించి నన్ను ఆదరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో 5వ వార్డుకు చెందిన బిజెపి పార్టీ పార్టీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 16వ వార్డులో మున్నూరు పుష్పలత శ్రీకాంత్ ప్రచార హోరు







ఏర్ కండిషనర్ గుర్తుకు పెరుగుతున్న మద్దతు

స్వచ్ఛందంగా మున్నూరు పుష్పలత శ్రీకాంత్ ను భారీ మెజార్టీ తో గెలిపిస్తామంటున్న ప్రజలు

**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గంగారం 16వ వార్డులో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మున్నూరు పుష్పలత శ్రీకాంత్ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, ప్రజల ఆశీస్సులు కోరుతూ ఆమె ముందుకు సాగుతున్నారు. వార్డులోని ప్రతి గల్లీలో తిరుగుతూ తమ గుర్తు ఏర్ కండిషనర్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పుష్పలత శ్రీకాంత్ దంపతులు అభ్యర్థిస్తున్నారు. శ్రీకాంత్ కి వార్డు ప్రజలతో ఉన్న పాత పరిచయాలు, ఆయన అనుచరుల స్నేహపూర్వక సంబంధాలు ప్రచారానికి ప్లస్ పాయింట్‌గా మారాయి. వెళ్ళిన ప్రతిచోటా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా, వ్యక్తిగత వ్యక్తిత్వం, సేవా దృక్పథాన్ని చూసి తమ ఓటు పుష్పలత శ్రీకాంత్ కే వేస్తామని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, గంగారం 16వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అభ్యర్థి దంపతులు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల నుండి వస్తున్న విశేష స్పందనను చూసి, తమ విజయం పై వారు ధీమా వ్యక్తం చేశారు.

# పాపన్నపేటలో వైభవంగా ప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**విజేత, పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట లో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. పాపన్నపేటలోని ప్రధాన కూడలి చౌరస్తాలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో గురువారం ఉదయం అభిషేక సేవలు, చందనోత్సవం, స్వామివారికి చంద్రంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు చెరువుపల్లి విశ్వనాథ శర్మ, దిగంబర శర్మ, నవీన్ శర్మ ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. క్షేత్రపాలకులు కాలభైరవ స్వామి, ప్రధాన ఆలయంలో ప్రసన్నాంజనేయ స్వామి వారలను వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ప్రత్యేక విశేష పూజలు, హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాన్ని వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రసన్న ఆంజనేయ స్వామి వారలను దర్శించుకుని తీర్థ అన్నప్రసాదాలను స్వీకరించారు.





# 7వ వార్డులో దూసుకుపోతున్న కారు ప్రచారం

ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతాం

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మిస్తాం

బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చిట్యాల అనంతరెడ్డి





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చిట్యాల అనంతరెడ్డి అన్నారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల మద్గుల్ చట్టంపల్లి గుడుపల్లి గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. వార్డులోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. వాడు ఓటర్లు నన్ను ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు రాత్రింబగళ్లు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. వికారాబాద్ మునిసిపల్ పరిధిలో అన్ని వార్డులలో కంటే ఏడవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వార్డులో స్మశాన వాటిక నిర్మిస్తానని ఆయన చెప్పారు. మున్సిపల్ అధికారులచే వార్డులోని సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని ఆయన కోరారు. తన నిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ప్రచారంలో వార్డు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి



వార్డులో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు పూర్తిచేస్తా

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సబావత్ విజయ రాజు

**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి ఆశీర్వదించాలని 6వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సబావత్ విజయ రాజు ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. గురువారం బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సబావత్ విజయ రాజు కేతావత్ శంకర్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు బాబు చవాన్ లతో కలిసి వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో గడపగడపకు తిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 6వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తానని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవకురాలుగా పనిచేస్తానని అన్నారు. వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన అభివృద్ధికి నోచుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మీ సేవకురాలుగా పనిచేస్తానని అన్నారు. కేతావత్ శంకర్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు బాబు చవాన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సహకారంతో 6వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 7వ వార్డు అభివృద్ధే లక్ష్యం

చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

స్పీకర్ సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేస్తాం

7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొప్పుల రామకృష్ణారెడ్డి



**విజేతవి,కారాబాద్, ప్రతినిధి :** వార్డు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాత్రింబగళ్లు కృషి చేస్తానని 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొప్పుల రామకృష్ణారెడ్డి అన్నారు. శాసనసభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ సహకారంతో వార్డుకు అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 7వ వార్డుకు చెందిన గుడుపల్లి మద్గుల్ చిట్టంపల్లి గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వార్డులో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ ఫార్మేషన్ రోడ్లు నిర్మాణం పూర్తి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. నేను ఆశతో రావడం లేదని ఆశయంతో వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా మసులుకొంటూ మీ సమస్యలు నా సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనునిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు. వార్డు ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు పనిచేస్తానని ఆయన తెలిపారు.

# గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది

15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది




**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** తెలంగాణలో గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఈ క్రమంలో తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదలయ్యాయి. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి..కేంద్ర ఆర్థిక శాఖతో సంప్రదింపులు జరపడంతో ఈ నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఈ నిధులు కొత్త ఊపిరి పోయనున్నాయి. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడం, నూతన పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో పంచాయతీల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధుల విడుదలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఎన్నికైన ప్రజాప్రతినిధులు సర్పంచ్‌లు ఉంటేనే ఈ నిధులను నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి బదిలీ చేస్తారు. ఇటీవల ఎన్నికలు ముగియడంతో ఈ ప్రక్రియ పూర్తయింది.. పంచాయతీలకు అందిన ఈ నిధులను ప్రధానంగా మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా అవసరాల కోసం రాష్ట్ర సర్కార్ ఖర్చు చేయనుంది.

# మేడారంలో ఘనంగా ముగిసిన తిరుగువారం



**విజేత, మేడారం ప్రతినిధి :** తెలంగాణలో మేడారంలో ఘనంగా ముగిసిన తిరుగువారం మేడారం మహాజాతరలో కీలకమైన తిరుగువారం పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడారంలో సమ్మక్క, కన్నెపల్లిలో సారలమ్మ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు కుటుంబసమేతంగా వచ్చి తల్లుల గద్దెలను, గుడి పరిసరాలను శుద్ధి చేసి, యాటను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుగువారంతో మేడారం మహాజాతర అధికారికంగా ముగిసిందని పూజారుల సంఘం ప్రకటించింది. కాగా మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ అమ్మవార్లను దర్శించుకున్నారు.

# హస్తం గుర్తుకు ఓటేద్దాం 7వ,వార్డ్ కౌన్సిలర్ శివ సాయిను గెలిపిద్దాం



**విజేత,పెబ్బేర్ :** పెబ్బేరు మన వార్డులో ఉంటూ అన్ని వేళలా ప్రజా సమస్యల దృష్టిలో ఉంచుకొని వార్డ్ అభివృద్ధి పనులలో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సమస్య, వీధి లైట్లు, వార్డ్ ప్రజలకు అవసరమగు పింఛన్లు, ఇంద్రమ్మ ఇండ్ల,సీఎం రిలీఫ్ ఫండ్స్ సమస్యలు,తీర్చుటకు ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తానని, 7వ,వార్డ్ ప్రజలు ఆశీర్వదించి హస్తంగుర్తు పైఓట్లు వేసి, వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను.మీ జంగాల శివ సాయి 7వ ,వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రచారంలో పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిని

స్పీకర్ సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

గెలుపే లక్ష్యంగా హోరెత్తిన ప్రచారం

కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బక్క అర్చన యాదగిరి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బక్క అర్చన యాదగిరి అన్నారు. గురువారం 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్పీకర్ సహకారంతో వార్డుకు అధిక నిధులు తీసుకువచ్చి 5వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరిస్తానని అన్నారు.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు డేట్ లైన్ చూడండి

# హమ్మయ్య ఇక్కడ హాయిగా ఉంది.!

గొల్లపల్లి బస్ స్టాప్ ప్రయాణికుల ప్రాంగణంలో కార్ పార్కింగ్..!



**విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి ;** వనపర్తి జిల్లా ఏదుల మండల పరిధిలోని గొల్లపల్లి బస్టాప్ ప్రయాణికుల ప్రాంగణంలో ఏపీ 09 బి జెడ్ 0996 అనే నెంబర్ గల రెడ్ కలర్ కారు బస్ స్టాప్ లో ప్రయాణికులు కూర్చునే స్థలంలో కారు పార్కింగ్ చేయడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది ఇది చూసిన వారంతా పార్కింగ్ చేయడానికి మరి ఎక్కడ స్థలం దొరకలేదా ఎంత డబ్బు ఉంటే మాత్రం ఇలా బస్ స్టాప్ లో కారు పార్కింగ్ చేస్తారా? అని చూసిన వారంతా అంటున్నారు

# పోలికపాడు గ్రామంలో ఆయిల్ ఫామ్ చెట్టు దగ్ధం

ఆయిల్ ఫామ్ ఉన్న కంచె ధ్వంసం

అజాగ్రత్తకు కారణమైన మంద వెంకట్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి



**విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల పరిధిలోని పోలికే పాడు గ్రామానికి చెందిన రైతు మంద తిరుపతిరెడ్డి తన వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ గత నాలుగు సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గత రెండు మూడు రోజుల క్రితం పక్క రైతు మంద వెంకటరెడ్డి గట్టుపై ఉన్న చెత్తను అంటించగా చెత్త కాలుతూ పోయి మంద తిరుపతి రెడ్డికి చెందిన ఆయిల్ పంప్చెట్టు దగ్ధమైనది అని రైతు వాపోయాడు ఆ జాగ్రత్త గా చెత్త ఆర్పిస్తూ ఆయిల్ ఫామ్ చెట్టు దగ్నానికి కారణమైన మంద వెంకటరెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గోపాల్పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# న్యాయవాది స్వప్నను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందజేసిన న్యాయవాదులు.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** యువ మహిళా న్యాయవాది స్వప్న హత్యను ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు ముద్దం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కుమార్ ల ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి హత్యకు గురైన మహిళా న్యాయవాది స్వప్నకి శ్రద్ధాంజలి ఘటించి, హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఫాస్ట్రాక్ట్ కోర్టు ఏర్పాటు చేసి త్వరగా న్యాయం జరిగేలా చూడాలని, గత ఆరు సంవత్సరాలుగా న్యాయవాదుల చట్టం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అడుగుతూ, ఉద్యమాలు చేస్తున్న వారు స్పందించకుండా ఆలస్యం చేయడం వల్లనే న్యాయవాదులపై ఈ దాడులు హత్యలు జరుగుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని లేనిచో ఈ న్యాయవాదుల అందరూ ఉద్యమం ఉధృతం చేసి రిలే నిర నిరాహార దీక్షలు, పాదయాత్రలు, అసెంబ్లీ, సెక్రటేరియట్, రాజభవన్ ముట్టడి చేస్తామని హెచ్చరించడం జరిగింది తదనంతరం న్యాయవాదులందరు నిర్యాలీగా బయలుదేరి స్థానిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి న్యాయవాదుల చట్టం తీసుకురావడానికి సహకరించాలని అసెంబ్లీలో చర్చకు తీసుకరావాలని అదేవిదంగా చట్టం అమలు అయేలా చూడాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు భాస్కర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మల్లేష్, రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు అంజన్ రెడ్డి, అశోక్, రవీందర్ రెడ్డి, జెపి మహేందర్, రవి కిరణ్, మురళి, నారాయణ రెడ్డి, డి.శ్రీనివాస్, జక్కుల జగన్, శ్రీశైలం, శ్రీకాంత్, భాను, మధు, రాజకుమార్, మహిళా న్యాయవాదులు ఎన్.మాధవి, రజిని ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# వార్డును అన్ని విధాలు అభివృద్ధి చేస్తా

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

మీ అమూల్యమైన ఓటు హెయిర్ కండిషనర్ గుర్తుకు వేసి ఆశీర్వదించండి

28వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి నీరోజీ శ్రావణి కవిరాజ్ కుమార్





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** 28వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ఇండిపెండెంట్ అభ్యర్థి నీరోజీ శ్రావణి కవి రాజ్ కుమార్ అన్నారు. గురువారం 28వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి నీరోజీ శ్రావణి కవిరాజ్ కుమార్ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మీ ఇంటి అమ్మాయిగా నడుచుకుంటానని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు హెయిర్ కండీషనర్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. ఆశతో కాకుండా ఆశయంతో మన వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని వెల్లడించారు. కౌన్సిలర్ గా ఆశీర్వదిస్తే 28వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. మీ సేవకురాలుగా మీ ఇంటి అమ్మాయిగా మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. మీ అమూల్యమైన ఓటు హెయిర్ కండీషనర్ గుర్తుకు వేసి గెలిపించాలని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో 28వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయడానికి వస్తున్న ఆదరించండి.

2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎస్డి.హీదాయత్ అలీ.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి జరిగిందని భవిష్యత్తులో కూడా బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ఎస్.డి.హీదాయత్ అలీ అన్నారు. ఇబ్రహీంపట్నంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గురువారం 2వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎస్డి.హీదాయత్ అలీ ఆధ్వర్యంలో వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వార్డు సభ్యులతో భారీ ర్యాలీ నిర్వహించి గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ పార్టీ హయంలోనే వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు వంటి పనులు, స్మశాన వాటికల చుట్టు ప్రహరి గోడలు, తాగునీటి వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు గడిచిన వార్డులో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని ధ్వజమెత్తారు. ఆడపిల్ల పెళ్లిళ్లు చేస్తే తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ఆగిపోయి ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన తల్లిదండ్రులకు అప్పులే మిగిలాయని, పాత పెన్షన్లు బంద్ అయి కొత్త పెన్షన్లు రాక వృద్ధులు వికలాంగులు లబోదిబోమంటున్నారని అన్నారు. ఈ 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేయాలన్నారు. వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకీ, మరోసారి అవకాశం ఇవ్వాలని 2వ వార్డులోని ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిట్టు జగదీశ్, మాజీ సర్పంచ్ పుట్ట గణేష్, ఎస్.డి ఉమర్, గరిగే శేఖర్ గౌడ్, హరీష్, సయ్యద్ భాయ్, అందెల మంజుల, జి.పద్మ, ఇందిరా, మున్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 2025-26 ఎకనామిక్ సర్వే అభూత కల్పనల వ్యవసాయ రంగం..

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు





**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ రేటు 6.3గా ఉంది. 2023-24లో అది 2.7కు తగ్గింది, మరల 2024-25లో పెరిగింది. ఆర్థిక సర్వే ప్రకారం 2017-18 నుండి వ్యవసాయ రంగం ఉత్పత్తి, ఉత్పాదకత ఎగుడు-దిగుడులకు లోనవుతూనే ఉంది. అంబరిల్లా పథకం కింద ఎనిమిది శాఖల ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి జరిగినట్లు నివేదించారు. అలాగే, పిఎమ్ క్రిషీ సించాయి యోజన ఎఐబిపి ఇరిగేషన్, ద్వారా నీటి వనరులు దేశంలో 41.7 శాతం నుండి 55.8శాతానికి సాగు విస్తీర్ణం పెరిగినట్లు నివేదించబడింది. కానీ, కేంద్ర బడ్జెట్‌లో ఈ పథకానికి 2021-22 నుండి నిధులు తగ్గిస్తూ వస్తున్నాయి. తెలంగాణతో సహా దక్షిణాది రాష్ట్రాలకు నిధులు కోత పెట్టారు. కృష్ణోన్నతి యోజన 2వ హరిత విప్లవం, పంటల వైవిధ్యం, వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధి, ప్రధాన కిసాన్ సమాన్ మంత్రి నిధి సంవత్సరానికి రూ.6వేల సబ్సిడీ పథకం,ఫర్ డ్రాప్ మోర్ గ్రాప్ పథకాల ద్వారా వ్యవసాయ రంగంలో ఉత్పత్తి ఉత్పాదకత పెరిగినట్లు చెప్పారు. ప్రపంచంలో రెండవ ర్యాంకులో కూరగాయలు, పండ్లు, ఆలుగడ్డలు ప్రపంచ ఉత్పత్తిలో 13 శాతం, ఉత్పత్తి, ఉల్లి ప్రపంచ ఉత్పత్తిలో 25శాతానికి పెరిగింది నివేదికలో వివరించారు. ఆర్థిక మంత్రి వివరించినట్లు వ్యవసాయ రంగం ఇంత అభివృద్ధి జరిగితే వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు ఎందుకు తీసుకుంటున్నాము? 2024-25లో చిరుధాన్యాల ఉప ఉత్పత్తులు రూ.5,450 కోట్లు, జీడిపప్పు రూ.14,083 కోట్లు, ముడి పత్తి రూ.10,326 కోట్లు, వంటనూనెలు రూ.1,46,729 కోట్లు, పప్పుధాన్యాలు, పంచదార, పాల ఉప ఉత్పత్తులు, సోయా ఉప ఉత్పత్తులు వేల కోట్లలో దిగుమతులయ్యాయి.ఎగుమతులు: తగ్గి..దిగుమతులు పెరిగి. 2014-15లో మొత్తం ఎగుమతి - దిగుమతుల లోటు రూ.8,40,739 కోట్లు కాగా 2024-25లో రూ.21,71, 761 కోట్లకు లోటు పెరిగింది. దిగుమతులకు డాలర్లలో చెల్లించాల్సి రావడం వల్ల, దేశంలోని ఎఫ్‌డిఐలు విదేశీ సంస్థాగత పెట్టుబడులు, తరలిపోవడంతో డాలర్ల కొరత ఏర్పడింది. కొనుగోలు పై ఒత్తిడి రావడం వల్ల రూపాయి విలువతో మారకంలో ఒక డాలరుకు రూ.92కు చేరింది. మరికొన్నెళ్లలో రూ.100కు చేరే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఎగుమతులు తగ్గి దిగుమతులు పెరగడం అంటే, పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ఉత్పత్తి రంగం పెరగడం లేదని అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత దేశ జనాభా 146 కోట్లతో ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉంది. కానీ, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో 30కోట్ల ఎకరాలు సాగుచేస్తున్న చైనా 82 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తితో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండగా, 28కోట్ల ఎకరాల సాగుతో 63కోట్ల టన్నుల ఆహార దాన్యాలతో అమెరికా రెండో స్థానంలో ఉంది. 33-34 కోట్ల ఎకరాల సాగులో మొదటి స్థానంలో ఉన్న భారతదేశం 35కోట్ల టన్నుల ఆహార దాన్యాలతో 3వ స్థానంలో ఉంది. పై దేశాలతో పోల్చినప్పుడు హెక్టారు ఉత్పాదకత చైనాలో 8 టన్నులు, అమెరికాలో ఆరు టన్నులు కాగా భారతదేశంలో 2.6 టన్నులుగా ఉంది. 1991 నుండి సరళీకృత ఆర్థిక విధానాలు అమలులో ఉన్నాయి, 1995లో డబ్ల్యూటిఓ షరతుల కారణంగా వ్యవసాయ రాయితీల్లో కోతలు వచ్చాయి.200 సంవత్సరాలలో విదేశీ చరిత్ర సంస్థలు వ్యవసాయ రంగంలో ప్రవేశించి దేశీయ పరిశోధనలను కుదించాయి. ఉత్పాదకత, ఉత్పత్తి జనాభా పెరుగుదలకు అనుగుణంగా పెరగలేదు. మోన్‌సాంటో, డూ-పాంట్, కార్గిల్, సిన్‌జంటా, బేయర్ లాంటి సంస్థలతో పాటు దేశీయ కంప్యూటర్ సంస్థలు, అదానీ, అంబానీల కంపెనీలు, ఐటీసీ, ఎల్‌అండ్‌టి, మహికో ఇలాంటి సంస్థలు వ్యవసాయ రంగంలోకి ప్రవేశించి ఎనభై శాతం విత్తన రంగంపై ఆధిపత్యాన్ని కలిగి ఉన్నాయి. దేశీయ పరిశోధన కేంద్రాల్లో పరిశోధనలు జరగకుండా, శాస్త్రవేత్తలను, నిధులను కేటాయించకుండా తగ్గించాయి. విదేశీ విత్తన టెక్నాలజీని దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ వాతావరణ పరిస్థితులకు, సరిపోక ఉత్పాదకత పెరగడం లేదు. జి-7 దేశాలు, అభివృద్ధి చెందిన స్విట్జర్లాండ్ లాంటి దేశాలనుండి దిగుమతులు సాగుతున్నాయి. వారికి ఆటంకం లేకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడానికి సరళీకరణ విధానాలను అమలు చేయడానికి భారత ప్రభుత్వంపై ఒత్తిడి ఉంది. వారి ఒత్తిడికి లొంగి వ్యవసాయ రంగాన్ని విదేశీ, దేశీ అధికార సంస్థలకు తాకట్టు పెట్టారు.. జనాభా పెరుగుదల కారణంగా సాగు భూమి విస్తీర్ణం తగ్గుతున్న సందర్భంలో హెక్టారు ఉత్పాదకతను పెంచి దేశ అవసరాలను తీర్చాలి. హెక్టారుకు కనీసం ఐదు విధంగా టన్నుల ఉత్పత్తుల వరకైనా చేరుకునే పరిశోధనలను అభివృద్ధి చేయాలి. హరిత విప్లవ కాలంలో 965-85, కాలంలో నాటి వేడి 33 డిగ్రీలు కాగా, నేడు యాభై డిగ్రీలకు పెరిగింది. ఈ వాతావరణానికి అను గుణంగా విత్తనాల పరిశోధనలు జరగాలి. ఎకనామిక్ సర్వే ప్రకారం 6.85 లక్షల గ్రామాల్లో 1,649.26 లక్షల క్వింటాళ్ల క్వాలిటీ విత్తనాలు 2.58కోట్ల మంది రైతులు ఉత్పత్తిని అందిస్తున్నారు. దేశం నుండి ఎఫ్-1, హైబ్రీడ్, అధికోత్పత్తి వంగడాల విత్తనాలను 20 దేశాలకు ఎగుమతులు చేస్తున్నాం. 18వేల కోట్ల విత్తనవ్యాపారం సాగుతోంది. కానీ, దేశీయ రైతులకు సర్టిఫైడ్ విత్తనాలు, తక్కువ నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తున్నారు. దేశీయ అవసరాలకు 160.45 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం. నాణ్యతగల విత్తనాలను సరఫరా చేయకపోవడం వల్ల రైతులు యేటా దిగుబడులు నష్టపోతున్నారు.

**ఇదేనా..ఆత్మనిర్భరత**

పప్పుల, వంటనూనెల ఉత్పత్తిలో ఆత్మనిర్భర్ భారత్ స్వయం పోషకత్వం చేస్తామని 2025 అక్టోబర్ ఒకటిన కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం మాత్రం దేశంలో ఎనిమిది లక్షల ఎకరాలకు మించలేదు. ప్రభుత్వం ప్రకటించిన టన్ను ఆయిల్ ఫామ్ పండ్లకు రూ.20వేలు లభించకపోవడంతో చాలామంది రైతులు ఆయిల్‌ఫామ్ తోటలను తీసివేస్తున్నారు. వేరుశనగతో పాటు తొమ్మిది రకాల నూనెగింజల పంటలు విస్తీర్ణం యేటా తగ్గుతున్నది. ముఖ్యంగా వ్యవసాయానికి పంట రుణాలు అత్యంత కీలకం రిజర్వుబ్యాంకు అదేశాల ప్రకారం బ్యాంకుల వ్యాపార ధనంలో నలభై శాతం వ్యవసాయ రంగానికి కేటాయించాలి. అందులో 18శాతం స్వల్పకాల, దీర్ఘకాలిక పంటరుణాలు ఇవ్వాలి. జిల్లా టెక్నికల్ అడ్వయిజరీ బోర్డ్ రికమండేషన్ ప్రకారం "స్కేల్ ఆఫ్ ఫైనాన్స్" ప్రకారం రుణ సౌకర్యం కల్పించాలి. ఆర్థిక సర్వే ప్రకారం రూ.15.93 లక్షల కోట్లు స్వల్పకాలిక రుణం, 12.77శాతం దీర్ఘకాలిక రుణం ఇచ్చినట్లు వివరించారు. 2025లో రూ.27.5లక్షల కోట్లు పంట రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు 7.72 కోట్ల అకౌంట్స్‌కు 10.20 లక్షల కోట్లు మార్చి 2025 వరకు పంపిణీ చేసినట్లు వివరించారు. వడ్డీ మాఫీ పథకం కింద 2015 నుండి 2026 వరకు రూ.1.77లక్షల కోట్లు చెల్లించినట్లు "కిసాన్ రిన్ పోర్టల్" ద్వారా వివరించారు. 30 షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, 42 రూరల్ రీజనల్ బ్యాంకు, 20 రాష్ట్ర సహకార బ్యాంకులు, 356 జిల్లాల సహకార బ్యాంకులు రుణాలిస్తున్నట్లు చెప్పారు. వాస్తవానికి బ్యాంకుల వ్యాపార ధనం ప్రకారం 40 లక్షల కోట్లు పంట రుణాలివ్వాలి. కానీ, బ్యాంకులు రుణ సౌకర్యం కల్పించకపోవడంతో ప్రయివేటు రుణాలపై ఆధారపడి ఆత్మహత్యలకు పాల్పడు తున్నారు. మార్కెటింగ్ అభివృద్ధి చేయడం ద్వారా, ఎఫ్‌పిఓల నిర్వాహణ ద్వారా రైతులకు గిట్టుబాటుధర కలిగించినట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం 22 పంటలకు కనీస మద్ధతు ధరలు నిర్ణయిస్తున్నది. కానీ, ఉత్పత్తి ధరపై యాభై శాతం ప్రకటించని కేంద్రం, ఉత్పత్తి ధరను నిర్ణయించడంలో అశాస్త్రీయ విధానం కొనసాగుతున్నది. యేటా రూ.18లక్షల కోట్ల వ్యాపారం మార్కెట్ల ద్వారా సాగుతుండగా రైతులు కనీస మద్ధతు ధర లభించక రూ.4లక్షల కోట్లు నష్టపోతున్నట్లు అశోక్ గులాటి ఆర్థికవేత్త ప్రకటించారు. 2027-28 నాటికి పదివేల ఎఫ్‌పిఓలను ఏర్పాటు చేస్తామని రిజిస్టర్ చేశారు. నిర్మాణం చేసిన ఎఫ్‌పిఓలకు నాబార్డ్, సన్నకారు రైతుల సహాయ కేంద్రం రుణాలు సబ్సిడీలివ్వడానికి ఇబ్బందులు పెట్టడంతో రిజిస్టర్ అయిన ఎఫ్‌పిఓలు పనిచేయకుండా ఉన్నాయి. ఇ-నాం మార్కెట్ ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్, అమలులోకి తెచ్చిన 2016 తర్వాత మూడేళ్లకు అది విఫలప్రయోగంగా ప్రధాని మోడీ పార్లమెంట్‌లో అంగీకరించారు. ఎపిఎమ్‌సి యాక్ట్‌ను సవరించి కార్పొరేట్ సంస్థలకు మార్కెట్‌లను కట్టబెట్టే ప్రయత్నం కేంద్రం చేసింది. లాభాల వేటలో ఉన్న కార్పొరేట్లు రైతుల ఉత్పత్తులను తక్కువ ధరలకు కొనుగోలు చేసి, ప్రాసెసింగ్ చేసి పెట్టు బడిపై రెట్టింపు లాభాలు సంపాదిస్తున్నారు.

**పంటల బీమా కంపెనీలకే లాభం..**

పంటల బీమా ఫార్స్‌గా తయారయింది. బీమా కంపెనీలకు యేటా రూ.5వేల కోట్ల వరకు ముట్టచెబుతున్నారు. రాష్ట్రంలో 24.57 కోట్ల కమతాలుండగా 4.5-5 కోట్ల మందికే బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. అందులో మూడు కోట్ల మందికి మాత్రమే క్లెయిమ్‌లు వస్తున్నాయి. 8 రాష్ట్రాలు ఫసలు బీమా నుండి బయటకి వచ్చాయి. రెండు రాష్ట్రాలు స్వంత బీమా పథకాన్ని అమలు చేస్తున్నాయి. ప్రకృతి వైపరిత్యాల వల్ల దేశంలో యేటా ఐదు కోట్ల ఎకరాలలో పంటలకు నష్టం వాటిల్లుతున్నది. 15వ ఆర్థిక కమిషన్ రూ.1.32 లక్షల కోట్లు మాత్రమే కేటాయించింది. జరుగుతున్న నష్టంలో ఈ పరిహారం పదిశాతం కూడా కాదు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్ల ద్వారా ఎలాంటి పరిహారాలు ఇవ్వడం లేదు.

**కుదేలవుతున్న వ్యవసాయం**

వ్యవసాయంలో యాంత్రీకరణ పెంచడానికి కస్టమ్ హైరింగ్ సెంటర్లు 2014-15 నుండి 2026 వరకు 25,689 కేంద్రాలను పెంచినట్లు చెప్పారు. 2025-26 మధ్య 558 కేంద్రాలను పెంచి ఎఫ్‌పిఓ, పిఏసిఎస్, ఎస్‌హెచ్‌జిల ద్వారా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి దేశంలో సన్న, చిన్నకారు రైతులు ఐదెకరాల, లోపు కలిగినవారు,12.37 కోట్ల మంది ఉన్నారు. వీరు మొత్తం రైతులలో 85శాతం ఉన్నారు. వీరికి కావాల్సిన చిన్న యంత్రాలను ఉత్పత్తి చేయకపోవడంతో, భారీ యంత్రాలను వినియోగించుకోలేక పోతున్నారు. అమెరికాలో 92శాతం, చైనాలో 57శాతం యాంత్రీకరణ ఉండగా భారతదేశంలో 22శాతం మాత్రమే యాంత్రీకరణ ఉంది. గ్రామాల్లో కూలీల కొరత వల్ల పంటల విధానాన్ని మార్చివేస్తున్నారు. టెక్నాలజీ సపోర్ట్ తగ్గడం, అడవి జంతువుల వల్ల జరుగుతున్న నష్టాలు, తదితర సమస్యల వల్ల వ్యవసాయ రంగం దినదినం నష్టదాయకం కావడంతో గౌరవ ప్రదమైన వ్యవసాయం వదులుకునే పరిస్థితి ఏర్పడుతోంది. కనీసం బడ్జెట్‌లోనైనా వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించి ఆదుకుంటారనుకుంటే అది కూడా లేదని తేలిపోయింది.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం.....

జిల్లా పశు వైద్యాధికారుల సంఘం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్. శ్రీలక్ష్మి



**విజేత,నర్సంపేట :** ఖానాపూర్ మండలం లోని ధర్మారావు పేట గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, నిర్వహించడం జరిగింది. శిబిరాన్ని స్థానిక సర్పంచ్ మాద్రాజు.వెంకన్న, హాజరై ప్రారంభించడం జరిగింది ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా స్థానిక పశువైద్యాధికారినీ జిల్లా పశు వైద్యాధికారుల సంఘం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్,, శ్రీలక్ష్మి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించవలెను దానివలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు, ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. డాక్టర్ బొమ్మెడ రవీందర్,ఏ డి మామునూరు హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుంది, గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుంది. కావున రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలి అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. ఈ శిబిరంనకు ఉపసర్పంచ్ కొంకటి రాజు,గోపాలమిత్ర సూపర్వైజర్ యండి జహంగీర్, పాలకేంద్రం అధ్యక్షులు టీ టీ కే హెల్త్ కేర్ కంపెనీ ప్రతినిధి ఏన్ పృధ్వీరాజ్, గోపాల మిత్రులు సిహెచ్ .లక్ష్మి నారాయణ. కే నరసింహ చారి బి. మధుకర్, ఎండీ.మాజిద్, ప్రశాంత్,గ్రామ రైతు సోదరులు హాజరైనారు. ఈ శిబిరంలో 78 పశువులు రాగా,32ఎదకు రాని 28 దూడలకు నట్టల నివారణ మందులు 8 గర్భకోశ వ్యాధులు 10 పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.

# గరిడేపల్లి కస్తూరిబా పాఠశాలలో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం



**విజేత గరిడేపల్లి ఫిబ్రవరి 6 :** గరిడేపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) పాఠశాలలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో "వివక్షను అంతం చేద్దాం - గౌరవాన్ని కాపాడదాం" అనే నినాదంతో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు.

**వైద్యాధికారి సూచనలు:**

ముఖ్య అతిథిగా విచ్చేసిన వైద్యాధికారి డాక్టర్ వి. నరేష్ గారు మాట్లాడుతూ, కుష్టు వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధి ప్రధాన లక్షణాలను ఈ విధంగా వివరించారు: శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ఏర్పడటం.చర్మం మందంగా మారి, జిడ్డుగా మెరవడం. చెవుల వెనుక, వీపు మరియు రొమ్ము భాగంలో నొప్పి లేని గడ్డలు రావడం. అరచేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం వల్ల చెప్పులు లేదా వస్తువులు జారిపోవడం.కాళ్లు, చేతులు తిమ్మిర్లు పట్టడం మరియు కంటి రెప్పలు వాల్చలేకపోవడం. సకాలంలో గుర్తించకపోతే చేతివేళ్లు, కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**నివారణ మరియు చికిత్స**

పైన పేర్కొన్న లక్షణాలు ఎవరిలోనైనా కనిపిస్తే వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్తలకు లేదా ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని కోరారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే బహుళ ఔషధ చికిత్స ( ఎం డి టి) ద్వారా పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఎన్. అంజయ్య గౌడ్, పాఠశాల ప్రత్యేకాధికారి శైలజ, ఉపాధ్యాయ బృందం, ఆరోగ్య కార్యకర్తలు కవిత, అంజలి, మరియు ఆశా కార్యకర్త ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై కృషి సఖీలకు అవగాహన

ద్రావణాలు, కషాయాల తయారీపై శిక్షణ





**విజేత గరిడేపల్లి ఫిబ్రవరి 6 :** స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం మరియు జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'జాతీయ ప్రకృతి వ్యవసాయ విభాగం' ప్రాజెక్టు కింద కృషి సఖీలకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం మూడవ రోజుకు చేరుకుంది.

**సమగ్ర వ్యవసాయంతోనే అధిక లాభాలు:**

విశ్రాంత శాస్త్రవేత్త శ్రీ బి. లవకుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో సమగ్ర వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. కేవలం పంటల సాగుకే పరిమితం కాకుండా, పశుపోషణను కూడా జోడించాలని సూచించారు. స్థానికంగా లభించే సహజ వనరులను వాడుకోవడం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గించి, రైతులు అధిక ఆదాయం పొందే మార్గాలను ఆయన వివరించారు.

**ప్రాయోగిక శిక్షణ:**

మృత్తిక శాస్త్రవేత్త శ్రీ ఏ. కిరణ్ గారు ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే వివిధ రకాల ద్రావణాలు మరియు కషాయాల తయారీ విధానాన్ని రైతులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ ద్రావణాలను పంటలపై ఏ సమయంలో, ఏ విధంగా వాడాలో ప్రాయోగికంగా చేసి చూపించారు. దీనివల్ల రైతులు సొంతంగా మందులను తయారు చేసుకునే నైపుణ్యాన్ని సాధించారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ శిక్షణలో ఆత్మ ఉప సంచాలకులు శ్రీమతి జి. నివేదిత, వ్యవసాయ అధికారిణి శ్రీమతి బి. భువనేశ్వరి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, సుమారు 30 మంది రైతులు మరియు కృషి సఖీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న గడ్డిపల్లి శాస్త్రవేత్తలు.

# మృత్యుపాశంలా 11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్



### అధికారుల నిర్లక్ష్యంపై ప్రయాణికుల ఆగ్రహం

**విజేత గరిడేపల్లి, ఫిబ్రవరి 6 :** మండల కేంద్రంలోని కల్మలచెరువు రోడ్డు చౌరస్తాలో ఉన్న 11 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఇప్పుడు ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే ఈ ప్రధాన కూడలిలో, ఎటువంటి రక్షణ వలయం (ఫెన్సింగ్) లేకుండానే ఈ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా దర్శనమిస్తోంది.

**చేతికి అందేంత చెంతనే మృత్యువు..**

ఈ ట్రాన్స్‌ఫార్మర్ రహదారికి ఆనుకుని ఉండటమే కాకుండా, కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా భూమికి తక్కువ ఎత్తులో ఉంది. దారి వెంట వెళ్లే ప్రయాణికులు పొరపాటున చేయి తగిలినా లేదా ఆదమరిచి అటువైపు వెళ్లినా ప్రాణాలు గాల్లో కలవాల్సిందే. పాదచారులు, వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

**అధికారులు, నాయకుల 'నిమ్మకు నీరెత్తినట్లు' వైఖరి**

ఇంతటి ప్రమాదకర పరిస్థితి కనిపిస్తున్నా.. స్థానిక లైన్‌మెన్ గానీ, ఏఈ గానీ కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. "ప్రమాదం జరిగిన తర్వాత వస్తారా? ప్రాణాలు పోయే వరకు ఎదురుచూస్తారా?" అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు గ్రామంలోని రాజకీయ నాయకులు సైతం ఈ సమస్యపై మౌనం వహించడం పట్ల ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది.

**ప్రయాణికుల డిమాండ్:**

తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ బలమైన రక్షణ వలయాన్ని (ఫెన్సింగ్) ఏర్పాటు చేయాలి.

ప్రమాద హెచ్చరిక బోర్డులను అమర్చాలి.

అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి.

ప్రమాదం జరగక ముందే విద్యుత్ శాఖ అధికారులు మేల్కొని రక్షణ చర్యలు చేపట్టాలని గరిడేపల్లి మండల ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు

# పాలిటెక్నిక్ కళాశాలల్లో ' సృజన టెక్ ఫెస్ట్' -విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు







**విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రతి సంవత్సరం నిర్వహించే ' సృజన టెక్ ఫెస్ట్--2026' కార్యక్రమం ఫిబ్రవరి 5వ తేదీన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయిలో ఘనంగా జరిగింది. ఈ టెక్ ఫెస్ట్‌ను జిల్లాలోని కేడీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ డా. ఎన్.వి.ఎస్. రాజీ, ప్రొఫెసర్ బి. తేజవర్ధన్, టెక్ ఫెస్ట్ కోఆర్డినేటర్ బి. శ్యామ్‌రాజ్ (మెకానికల్ హెచ్‌ఓడి), అలాగే కేడీఆర్ జీపిటి ప్రిన్సిపాల్ బి. జగన్ ఆధ్వర్యంలో నిర్వహణ జరిగింది.ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలైన మహబూబ్‌నగర్, కొడాడ, వడెపల్లి, కేడీఆర్ తదితర కళాశాలల విద్యార్థులు రూపొందించిన సాంకేతిక ప్రాజెక్టులను జ్యూరీ సభ్యులు సునిశితంగా పరిశీలించారు.ప్రాజెక్టుల రూపకల్పన, వినియోగ సామర్థ్యం, సమాజానికి ఉపయోగకరత అంశాలను ఆధారంగా తీసుకుని జ్యూరీ సభ్యులు గ్రేడింగ్ చేసి బహుమతులు ప్రకటించారు.రైతులకు అత్యంత ఉపయోగకరంగా రూపొందించిన ధాన్యాలు ఎండబెట్టే యంత్రం ప్రాజెక్టుకు గాను కేడీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా కేడీఆర్ జీపిటి డీఎంఈ 2023--26 బ్యాచ్ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, మెకానికల్ హెచ్‌ఓడి శ్యామ్‌రాజ్ , మెకానికల్ శాఖ అధ్యాపకులు, సీనియర్ లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ మరిన్ని వినూత్న, ప్రజాప్రయోజన ప్రాజెక్టులు రూపొందించి రాష్ట్ర స్థాయిలో కళాశాల పేరు ప్రతిష్టలను పెంచాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ ప్రాజెక్టు లోకల్ మరియు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడంతో పాటు, రాష్ట్ర స్థాయి 'తెలంగాణ స్టేట్ లెవెల్ టెక్ ఫెస్ట్'కు ఎంపికై పాల్గొనే అనుమతి పొందింది.

# కొప్పోల్ జాతర ఏర్పాట్లపై సమీక్ష





**విజేత, పెద్దశంకరంపేట్ ప్రతినిధి :** మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయ ఆవరణలో నిర్వహించే జాతర ఏర్పాట్లపై ఇంచార్జి తహసీల్దార్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైతువేదికలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 14 నుండి నిర్వహించే కొప్పోల్ జాతర ఉత్సవాలు ఈనెల 17 వరకు నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్లపై పోలీస్, వైద్య, విద్యుత్, ఫైర్, ఫారెస్ట్, పంచాయతీ కార్యదర్శులతో ఆయా శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, కొప్పోల్ ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. కొప్పోల్ ఆలయం చుట్టూ పంట పొలాలు ఉన్నందున కొత్తపేట చౌరస్తా వద్ద వాహనాలు నిలిపే విధంగా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీటి సౌకర్యం, అన్నదానం కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రజలకు వైద్య సేవలందిస్తూ రాత్రి వేళలో సైతం పోలీసు బంధోబస్తు నిర్వహించాలన్నారు. మద్యం దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి బద్రతల పరిరక్షణ కోసం ఆలయ కమిటీతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు. బండ్ల ఊరేగింపు సమయంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు పర్యవేక్షించి ఎడ్ల బండ్లను వరుస క్రమంలో పంపాలన్నారు. గుండంలో క్లోరినేషన్ ను ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని జాతర సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. బండ్లు తిరుగు సమయంలో అందుబాటులో ఉన్న పంచాయతీ కార్యదర్శులు నియమించి శాంతి బద్రతలు పరిశీలిస్తామన్నారు. రెవెన్యూ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది శాంతిబద్ధతలు పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి కుమార్, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, ఫైరర్ ఎస్ఐఐ వైద్యాధికారి శరీపొద్దిన్, ఎంపీవో జాకీర్ హుసెన్, ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వర్రెడ్డి, రాయిని మధు సూధన్, రాజశేఖర్రెడ్డి, కందుకూరి రవిందర్, ఎర్రం రమేశ్, గాండ్ల సంగమేశ్వర్, సతీష్ గౌడ్, ప్రభులు సార్, మురళీగౌడ్, కిషన్ రావు, బేతయ్య, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నెలలుగా జీతాలే లేవు

### మిషన్ భగీరథ కార్మికుల ఆవేదన

### ఎఈ -డిఈ ల నిర్లక్ష్యంపై ఆరోపణలు



**విజేత, పెద్దశంకరంపేట్ ప్రతినిధి :** నారాయణఖేడ్ నియోజకవర్గంలో మిషన్ భగీరథ పనుల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. శ్రీ గాయత్రి కాంట్రాక్ట్ పరిధిలో పనిచేస్తున్న దాదాపు 125 మంది కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు అందడం లేదు. కుటుంబ పోషణ, అద్దెలు, పిల్లల చదువులు- అన్నీ నిలిచిపోయాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల హక్కులపై కాంట్రాక్టర్ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. గత రెండు సంవత్సరాలుగా ఈఎస్ఐ, పిఎఫ్ చందాలు కట్టడం లేదని కార్మికులు చెబుతున్నారు. దీని వల్ల అనారోగ్యం లేదా ప్రమాదం జరిగినప్పుడు కనీస భద్రతా రక్షణ కూడా లేకుండా పోతోందన్నారు. పనిస్థలాల్లో భద్రతా ఏర్పాట్లు లేకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది. సేఫ్టీ షూస్, టార్చ్ లైట్లు ఎల్‌ఈడి ఇవ్వకుండానే ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేయిస్తున్నారని తెలిపారు. రాత్రివేళలు, లోతైన ప్రదేశాల్లో పని చేయాల్సి వచ్చినా అవసరమైన పరికరాలు లేకపోవడంతో ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందన్నారు. ఈ అంశాలపై ఫిర్యాదులు చేసినా ఏ ఈ, డి ఈ అధికారులు పట్టించుకోవడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. జీతాల విడుదల, చట్టబద్ధమైన సదుపాయాల అమలులో అధికారుల మౌనం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

# ఘనంగా ముగిసిన శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయ 6వ వార్షికోత్సవము మరియు శ్రీ రాజరాజేశ్వర స్వామి వార్ల ప్రథమ వార్షికోత్సవము







**అక్షర విజేత: కుత్బుల్లాపూర్ :** పటాన్చెరువు నియోజకవర్గం, గడ్డపోతారం మున్సిపాలిటీ, కిష్టాయపల్లి గ్రామంలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా 6వ వార్షికోత్సవము మరియు శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవము ఘనంగా మూడు రోజులపాటు జరిగిందని వావిలాల ఫ్యాక్స్ వైస్ చైర్మన్, ఆలయ ధర్మకర్తలైన సంధయ్యగారి విద్యానందరావు తారకేశ్వరి దంపతులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు గణపతి పూజ, పుణ్యాహవాచనము, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము, రెండవ రోజు శ్రీ రుద్ర హవనము, మూడవరోజు విశేషంగా బాబా గారికి శతఘటాభిషేకము మరియు లక్ష పుష్పార్చనాది వైదిక క్రతువులు ఆలయ అర్చకులైన తిరునహరి సాయి కుమార్ మరియు మారుతిస్వామిచే చేయడం జరిగిందని, అదేవిధంగా బాబా గారి ఆశీస్సులతో ఈ మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడము, ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడము జరిగిందని తెలిపారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బిఆర్ఎస్ నాయకులు శంభిపూర్ కృష్ణ వార్షికోత్సవంలో పాల్గొని బాబాగారి దర్శించుకుని ఉత్సవ ఏర్పాట్లు బాగా జరిగాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్ భరత్ కుమార్, దుండిగల్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్, ఆలయ నిర్వాహకులు సతీష్ విజయ, సాంబశివరావు, సాయికుమార్, రామశ్రీనివాస్ మరియు భక్తులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో గరిడేపల్లి మండల గౌడ సర్పంచులకు ఘన సన్మానం



**విజేత గరిడేపల్లి ఫిబ్రవరి 6 :** హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా నూతన గౌడ సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండలానికి చెందిన గౌడ కులపు సర్పంచులను గౌడ సంఘం ప్రముఖులు మరియు పెద్దలు మర్యాదపూర్వకంగా సత్కరించారు గరిడేపల్లి సర్పంచి ఫోరం అధ్యక్షుడు, రాయనిగూడెం సర్పంచ్ గుండు రామాంజిగౌడ్, మంగాపురం సర్పంచ్ బత్తిని అంజయ్య గౌడ్, మరియు కీతవారిగూడెం సర్పంచ్ బొల్లేపల్లి రామనాథంలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా గౌరవించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తల్వారి సుమన్ గౌడ్, పంజాల జయంతి గౌడ్, రేఖ గౌడ్, సుప్రజ హాస్పిటల్ ఎండి విజయ్ గౌడ్, చేరుకు సుధాకర్ గౌడ్, దేశగాని సాంబశివ గౌడ్, రామారావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో గౌడ ప్రజాప్రతినిధులు ఆదర్శంగా నిలవాలని, కుల బాంధవులందరూ ఐక్యంగా ఉండి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. తమను గౌరవించినందుకు సర్పంచులు గౌడ సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గౌడ కుటుంబ సభ్యులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుంది



### డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు





**విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి ;** వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గస్థాయి సీఎం కప్ క్రీడోత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి హాజరైనారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ ఇటలీ, గ్రీస్, చైనా, అమెరికా వంటి దేశాలు ఒలంపిక్స్ లో అత్యధిక మెడల్స్ గెలుస్తున్నాయి కానీ 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం మాత్రం తక్కువ మెడల్స్ గెలుస్తుండడం బాధాకరమని వచ్చే ఒలంపిక్స్ లో భారతదేశానికి అత్యధిక మెడల్స్ రావాలని ఎక్కువ మంది క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రం నుంచి ఉండాలని అన్నారు. ఆటలకు కులమత బేధాలు లేకుండా ఎవరైతే పట్టుదలతో సాధన చేస్తారో వారికి విజయం లభిస్తుంది అని అన్నారు. క్రీడాకారులు మైదానంలోకి దిగిన తర్వాత ప్రపంచాన్ని మరిచిపోయి ఆడుతే ప్రపంచమే క్రీడాకారుల వైపు చూస్తుందని క్రీడాకారులను చిన్నారెడ్డి ఉత్సాహపరిచారు. విద్యార్థులు ఉదయం సాయంత్రం ఆటలు ఆడుతూ ఆటలో నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని అన్నారు. గత ప్రభుత్వంలో క్రీడలకు 350 కోట్లు మాత్రమే కేటాయించే వారిని ప్రజా ప్రభుత్వం మాత్రం 850 కోట్లు బడ్జెట్లో కేటాయించిందని వచ్చే బడ్జెట్లో 1000 కోట్లకు పెరుగుతుందని అన్నారు. ఆటలలో క్రికెట్ క్రీడకి ఎక్కువ ఆకర్షణ ఉందని కానీ ఒలంపిక్స్ లో మెడల్స్ హాకీ , ఫుట్ బాల్ ఇంకా క్రీడల వైపు క్రీడాకారులు దృష్టి పెట్టాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి ఓటమి కూడా భాగమేనని ఓటమి నుంచి గుణపాటాలు నేర్చుకొని విజయం సాధించాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. మనకంటూ ఒక గుర్తింపు ఉండకపోవచ్చు కానీ మనం ఆడే ఆట ద్వారా చాలామందికి గుర్తుండిపోతాం అలాగే మన ప్రాంతానికి గుర్తింపు తెస్తాం కాబట్టి క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేయాలని క్రీడాకారులకు సూచించారు. వనపర్తి లో ఎక్కువ క్రీడాకారులను తయారు చేసింది నారాయణదాసు ని అన్నారు. పల్లెలో ఉన్న మట్టి మాణిక్యాలను వెలికి తీయడానికి సీఎం కప్ పనిచేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. సీఎం కప్పులో విజేతలుగా నిలవాలని క్రీడాకారులకు చిన్నారెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీఅధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సురేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి , క్రీడాకారులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట

### తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖాధికారి వెంకటేష్



**విజేత గరిడేపల్ల ఫిబ్రవరి 6 :** ప్రజలు డబ్బుకు సంబంధించిన వ్యవహారాలపై తెలివిడి పెంచుకున్నప్పుడే మోసాలను అరికట్టడం సాధ్యమవుతుందని తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖాధికారి వెంకటేష్ గౌడ్ అన్నారు. గరిడేపల్లి మండలంలోని కోనాయిగూడెం మరియు వెలిదండ గ్రామాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాభ్యాసంపై చైతన్య సదస్సు నిర్వహించారు.

**సదస్సులోని ముఖ్యాంశాలు:**

నేరాలపై జాగ్రత్త: బ్యాంకుల పేరుతో వచ్చే మోసపూరిత ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులకు మీ ఖాతా గురించిన రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదని ఆయన కోరారు.

ఆర్థిక రక్షణ: బీమా పథకాలు, సాగు రుణాలు, మరియు పసిడి రుణాలను సరైన పద్ధతిలో వాడుకోవడం ద్వారా కుటుంబానికి ఆర్థిక రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు: ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా, సురక్ష బీమా, అటల్ పింఛను పథకం వంటి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.

**కళారూపాల ద్వారా చైతన్యం:**

ఈ కార్యక్రమంలో భాగంగా విభూతి శ్రీనివాసరాజు, విప్పా ఏడుకొండలు బృందం ప్రదర్శించిన ప్రదర్శనలు ప్రజలను ఆలోచింపజేశాయి. వినోదభరితమైన విద్యత్తులు (మ్యాజిక్), జానపద పాటల ద్వారా నవ్విస్తూనే.. తక్కువ వడ్డీకి లభించే రైతు రుణాలు, వివిధ రకాల బీమాలు మరియు బ్యాంకు పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు శాఖాధికారి వెంకటేష్‌తో పాటు నగదు అధికారి అప్పల నాయుడు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

# న్యాయవాది హత్యను ఖండిస్తూ న్యాయవాదుల నిరసన







**విజేత హైదరాబాద్ బెల్లంపల్లి :** రంగారెడ్డి జిల్లాలో యువ న్యాయవాది స్వప్న హత్యను ఖండిస్తూ బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అధ్యక్షులు అంకం శివకుమార్, జనరల్ సెక్రటరీ చేను రవికుమార్, నల్లుల సంగీతం మాట్లాడుతూ ప్రజలకు న్యాయం జరిగేలా నిత్యం పోరాడే న్యాయవాదులపై దాడులు చేయడం దారుణం అన్నారు. వెంటనే అడ్వకెట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## అంగన్వాడీ చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ



**విజేత మామడ :** అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకునే చిన్నారులకు క్రమశిక్షణ, పాఠశాల వాతావరణంపై అవగాహన కల్పించేందుకు మరింత కృషి చేయాలని కమల్ కోట సర్పంచ్ రావుల ముత్యం రెడ్డి అన్నారు. గురువారం రోజునమండలం లోని కమాల్కోట గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని, చిన్నతనం నుంచే బడికి వెళ్లడం అలవాటు చేసుకోవాలనీ, పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మద్ రెడ్డి అంగన్వాడీ టీచర్ మమత, అంగన్వాడీ కేంద్ర చిన్నారులు ఉన్నారు.

## మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి



**విజేత మరిపెడ :** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తాత్కాలికంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సీతారాంపురం మార్చడం కొరకు ఆరోగ్య మందిరాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ పరిశీలించారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానం లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా మున్సిపాలిటీ మార్కెట్ రోడ్ లో ఆరోగ్య కేంద్రానికి రెండు రోజుల్లో మారుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి పాల్గొన్నారు.

## బేగంపేటలో ఎయిర్టెల్ ఉద్యోగులకు ట్రాఫిక్ పై అవగాహన సదస్సు






**విజేత, హైదరాబాద్ బ్యూరో:** రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు బేగంపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఎయిర్టెల్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బేగంపేటలోని ఎయిర్టెల్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమం ట్రాఫిక్ ఏసిపి శంకర్రాజు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సులో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అవసరం గురించి ఉద్యోగులకు వివరించారు. ముఖ్యంగా అతివేగం ప్రమాదాలు, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ వినియోగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, లేన్ డిసిప్లిన్ వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా అనేక రోడ్డు ప్రమాదాలను నివారించి అమూల్యమైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత అంబాసిడర్లుగా మారి సమాజంలో ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి హీరో మోటార్స్ ప్రతినిధులు శ్రీ సాదిక్, శ్రీ ప్రవీణ్ (మేనేజర్), ఎయిర్టెల్ సీఈఓ అజయ్ అనంత్ పద్మనాభన్, నోడల్ హెడ్ శ్రీమతి గీత, నోడల్ ఆఫీసర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా



**విజేత హైదరాబాద్ బెల్లంపల్లి :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణంలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల ఏర్పాటు, పోలీసు బందోబస్తు, సిబ్బంది కేటాయింపు వంటి అంశాలను సీపీ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల సమయంలో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, చట్టాన్ని ఉల్లంఘించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, 1 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్ట్ చేస్తే తీవ్ర ఊరుకునేది లేదు.

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి.




**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ఇటీవలే కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సోహెల్ అనే బిఆర్ఎస్ కార్యకర్తకు ప్రశాంత్ రెడ్డి అండగా నిలిచారు. గురువారం బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థికి ప్రచారం నిర్వహిస్తున్న సోహెల్ ను ఇబ్రహీంపట్నం పోలీసుల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై ప్రశాంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహిస్తున్న నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అయన హెచ్చరించారు. అలాగే మాజీ కౌన్సిలర్ ముత్యాల నరేష్(చిన్న), ఇబ్రహీంపట్నం నియోజకవర్గం విద్యార్థి విభాగం నాయకుడు నిట్టు జగదీష్ లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, బెదిరిస్తున్నారని ఇకపై ఇలాంటి బెదిరింపులు కాంగ్రెస్ నాయకులు, పోలీసులు బెదిరిస్తే, ఊరుకునేది లేదని ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

### గ్రామ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం భావనందపూర్ గ్రామానికి చెందిన రెడ్డమైన నర్సయ్య తండ్రి బాలయ్య కు రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదల అయిన60000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గ్రామ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్ అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లా మారిందని అన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లలో పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేసిన పేద ప్రజలు ఈ పథకాన్ని సద్వినియం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల ఆర్థిక స్తోమత గురించి ఆలోచించే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులు ప్రారంభం

### ప్రారంభించిన కన్నాల సర్పంచ్ నాతరి మల్లమ్మ



**విజేత హైదరాబాద్ బెల్లంపల్లి :** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో గురువారం ఉపాధి హామీ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. సర్పంచ్ నాతరి మల్లమ్మ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పని దినాలను 100 నుంచి 120 రోజులకు పెంచడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం....

నర్సంపేట పట్టణ ప్రగతి బీజేపీతోనే పురోగతి....

నర్సంపేట మున్సిపాలిటీలో బిజెపి జోరుగా ఎన్నికల ప్రచారం...

బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్...

నర్సంపేట మున్సిపాలిటీ వార్డుల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం....





**విజేత, నర్సంపేట :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలోఈ భాగంగా నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 2, 19, 20, 21, 22, 23, 24వ వార్డుల్లో స్థానిక కార్యకర్తలు, నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు మైస శోభన్, సూత్రపు సరిత, పుష్ప, బాల్నే శైలజ జగన్, కోమండ్ల సప్తగిరి, గూడూరు సందీప్ గార్లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్.బీజేపీ అభ్యర్థుల మద్దతుగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలతో మున్సిపాలిటీ పరిధిలోని ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేసి ఓటర్లను వారి యొక్క అమూల్యమైన ఓటు బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపించగలరని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రబారి శ్రీమతి రావు పద్మ, బిజెపి రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ జిల్లా మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం

### టింకు గౌడ్



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గం కంటోన్మెంట్ బోర్డుకు నూతనంగా నియమితులైన కంటోన్మెంట్ బోర్డు సీఈవో అరవింద్ కుమార్ ని కంటోన్మెంట్ బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు రాగిరి టింకు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని కోరారు.

## మోసపూరిత హామీలు నమ్మకండి

### మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**విజేత హైదరాబాద్ బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపాలిటీ 3వ వార్డులో ప్రచారం నిర్వహించి బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీల బాకీకార్డును ఇంటింటికి పంపిణీ చేసి వివరించి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 3వ వార్డు కౌన్సిలర్ గా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బెడ్డల సౌజన్య-విజయ్ కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జిలు నగేష్ ముదిరాజ్, రవీందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి సౌజన్య-విజయ్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్,బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 4వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి చిలువేరు సునీతను గెలిపించాలి

### చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే



**విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పరకాల పట్టణంలోని 4వ వార్డులో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ అభ్యర్థి చిలువేరు సునీతని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.పరకాల పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో బిఆర్ఎస్ పార్టీకి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు.బిఆర్ఎస్ పాలనలో పరకాల మున్సిపాలిటీ అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, అదే అభివృద్ధిని కొనసాగించాలంటే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయం అత్యంత అవసరమని స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే చిలువేరు సునీత గారికి 4వ వార్డు ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బాసటగా పెన్షనర్లు




**విజేత ఖమ్మం :** జాతీయ విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని ఏఐజాక్టో ఆధ్వర్యంలో వేలాదిమంది ఉపాధ్యాయులు ఢిల్లీ బాటపట్టగా, వారికి బాసటగా ఎస్జిపిఏటి ఆధ్వర్యంలో పెన్షనర్లు ప్రదర్శన చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయాలని,ఎన్ఇపి2020 ఉపసంహరించాలని, పాఠశాలల రద్దు లేదా కలపటాన్ని ఆపాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులకు దూరంగా ఉంచాలని, ఎంఎల్సి ఎన్నికలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల కోరికలను సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పరిశ పుల్లయ్య, రాయలరవికుమార్ ఆధ్వర్యంలో సంఘీభావంగా నేడు ప్రదర్శన నిర్వహించారు.కార్యక్రమంలోసంఘ భాద్యులు బికృష్ణకుమారి, తాడిఅంజలి, బెల్లం రాధాకృష్ణ, నాగప్రసాద్, సుధాకర్, హుస్సేన్, నారాయణ, వెంట్రామనర్సయ్య, వెంకటేశ్వర్లు, అంజన్రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల గడ్డపై కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి లేదు



**విజేత: హన్మకొండ/ పరకాల :** గురువారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 12వ వార్డు కోడెల మౌనిష దిలీప్ మరియు 21వ వార్డు అభ్యర్థి సూదమల్ల రమేష్ గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని,ఒక ప్రణాళిక వ్యవస్థతో పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కి లేదని, దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చినారు అని, దళితులకు మూడెకరాల భూమి,దళిత ముఖ్యమంత్రి, దళితబంధు వంటి మోసపూరిత హామీలతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. పరకాల పట్టణం అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ ప్రయాణం, ఇందిరమ్మ చీరల పంపిణీ, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

## గూడూరు గురు పీఠంలో ప్రత్యేక పూజలు!

ట్రస్ట్ చైర్మన్ పెద్ద గోని రమాదేవి శివకుమార్ గౌడ్ పుణ్య దంపతులుఅన్నదాన నిర్వాహకులు!!







**విజేత,శివంపేట :** శివ్వంపేట మండలం గూడూరు లో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా ఆలయాల మందిరాలను నిర్మించి భక్త జనులకు దర్శన భాగ్యం కల్పించిన గుడూర్ గ్రామానికి చెందిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని రమాదేవి శివకుమార్ గౌడ్ శ్రీ గురు పీఠంలో శ్రీ దత్తాత్రే మహా స్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయంలో గురువారం సందర్భంగా భక్తులకు అభిషేక అర్చనలు, దత్తాత్రేయ స్వామి స్తోత్రం పరణము, దత్తాత్రేయ స్వామి హారతి ఆలయ పూజారులు శక్తి తివారి ఆశు తివారి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్ర సాదాలు అందజేశారు. స్వామివారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయనికి వచ్చిన భక్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెద్దగౌని స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, రాజ్యంబిక్షపతి యాదవ్, పెద్ద గోని శ్రీనివాస్ గౌడ్, స్థానిక గూడూరు గ్రామ సర్పంచ్ బ్యాగరి నర్సయ్య, ఉప సర్పంచ్ కొత్తపేట వెంకటేశం గౌడ్, భీమనపల్లి మురళి,కొడకంచి సుదర్శన్ గౌడ్ బాసంపల్లి పోచగౌడ్ రమేష్ గుప్తా కొండల్ కల్లూరి రాజు కె.వెంకటేష్ యాదగిరి భానుచారి సత్యనారాయణ గౌడ్ శెట్టిపల్లి బిక్షపతి గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాటతప్పితే దేశవ్యాప్తంగా అగ్గి రాజేస్తాం

వేముల మహేందర్ గౌడ్



**విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి( ఫిబ్రవరి 5 ) :** వచ్చే ఏప్రిల్ 1 నుంచి నిర్వహించబోయే జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1931లో జరిగిన కులగణన తర్వాత గతేడాది ఏప్రిల్ 30న ఢిల్లీలో ప్రధాని మోడీ అధ్యక్షతన నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో జనగణనతో పాటు కులగణన చేపడుతామని నిర్ణయించారన్నారు. జనవరి 22న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 33 ప్రశ్నలతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, 12వ ప్రశ్నలో ఎస్సీనా, ఎస్టీనా, ఓబీసీనా అని ప్రశ్నావళిలో అడిగితే నష్టం ఏముందని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు. ఓబీసీ కాలాన్ని ప్రత్యేకంగా చేర్చకపోవడంతో 70 కోట్ల మంది బీసీలు తమ అస్తిత్వాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులగణనపై కేంద్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని, లేకుంటే 27 మంది ఓబీసీ మంత్రులు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో త్వరలోనే 29 రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, భారత్ బంద్ కానీ, జాతి కులగణనను బహిష్కరించే విషయాన్ని చర్చిస్తామన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఆదరించండి... రాజన్న అభివృద్ధి గెలుపుకు శ్రీరామరక్ష... మాజీ ఎంపీపీ కుమార్ గౌడ్...





**విజేత,రఘునాథపల్లి :** స్టేషన్ఘన్పూర్ మున్సిపల్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య చేసిన అభివృద్ధి గెలుపు శ్రీరామరక్ష అని మాజీ ఎంపీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రోళ్ల కుమార్ గౌడ్ జిల్లా నాయకులు గూడ కిరణ్ కుమార్ అన్నారు. గురువారం స్టేషన్ఘన్పూర్,చాగల్లు లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.. ప్రచారంలో భాగంగా వై కుమార్ గౌడ్ మాట్లాడుతూ కార్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు. స్వార్థపరుడు.. ఊసరవెల్లి కడియం శ్రీహరికి ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గూడా కిరణ్ కుమార్, నియోజకవర్గ మహిళ నాయకురాలు మట్లపల్లి సునీత రాజు, బండి కుమార్ గౌడ్,సునీత, ముప్పిడి సాంబ, తదితరులు పాల్గొన్నారు.

## మారేడుపల్లి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపులో జాప్యం

ధర్నాలో ఎంపీ ఈటెల రాజేందర్





**విజేత, హైదరాబాద్ బ్యూరో :** పేదల కోసం నిర్మించిన ఇళ్లను సంవత్సరాలు గడుస్తున్నా కేటాయించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ విమర్శించారు. మారేడుపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేస్తూ కార్పొరేటర్ కె. దీపిక నరేష్ నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని బాధితులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017లో ఇళ్ల నిర్మాణం పూర్తయినా ఇప్పటివరకు కేటాయింపులు జరగకపోవడం విచారకరమన్నారు. భూమి ఇచ్చిన పేదలకు ఇళ్లు ఇస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఒక ఎంపీగా తాను పలుమార్లు అధికారులను, మంత్రులను కలిసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ధర్నా చేసినా, వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పిన హామీ కూడా అమలు కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై బాధ్యతగా స్పందించాల్సిన అధికారుల్లో నిర్లక్ష్య ధోరణి పెరిగిందని, ప్రజాప్రతినిధులకు గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. పేదల కన్నీళ్లు వృథా కావని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఇళ్ల కేటాయింపు పూర్తి చేయాలని హెచ్చరించారు. ఆలస్యం కొనసాగితే ప్రభుత్వానికి రాజకీయ పరమైన పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు.

## ఎర్రవల్లిలో మదర్,బేబీ కిట్ ప్రారంభం

గ్రామ సర్పంచ్ మండల ఫోరం ప్రధాన కార్యదర్శి కవిత రాంమోహన్ రెడ్డి



**విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ మండల ఫోరం ప్రధాన కార్యదర్శి కవిత రాంమోహన్ రెడ్డి డిసెంబర్ 22 తర్వాత డెలివరీ అయిన మహిళలకి,గురువారం రోజు మదర్ మరియు బేబీ కిట్ ను ప్రారంబించారు.ఈ సందర్బంగా వారు మాటాడుతూ ఇప్పటి నుండి ఎర్రవల్లి గ్రామంలో డెలివరీ అయిన ప్రతి మహిళకి మదర్ బేబీ కిట్ అందజేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువులకు స్టడీ మెటీరియల్ ఒక వరం:అధికారులు






**విజేత,రాయికోడ్:** విద్యార్థుల చదువులకు,పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి స్టడీ మెటీరియల్ ఒక వరం లాంటిదని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల తహశీల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీఓ మసూద్ షరీఫ్,ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.గురువారం రాయికోడ్ లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలోని 98 మంది పదో తరగతి విద్యార్థులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 65 మంది పదో తరగతి విద్యార్థులకు సాక్షి వారి గణితం,భౌతిక శాస్త్రం స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షి యాజమాన్యం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయం అని ఈ స్టడీ మెటీరియల్ తో విద్యార్థుల చదువుకు ఎంతో దోహదం చేస్తుందని కొనియాడారు అలాగే విద్యార్థులు శ్రద్ధతో కష్టంగా కాకుండా ఇష్టాంగ చదువుకుని పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## విజేత వార్తకు స్పందించిన అధికారులు

నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న జిహెచ్ఎంసి అధికారులు

నామ మాత్రపు తనిఖీలు చేసిన తుక్కుగూడ జిహెచ్ఎంసి అధికారులు



**విజేత మహేశ్వరం :** అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తుక్కుగూడ జిహెచ్ఎంసి అని విజేత పత్రికలో వార్త రావడంతో విజేత వార్తకు స్పందించిన అధికారులు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తుక్కుగూడ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, టిపిఓ రఘునాథ, తెలిపారు. విజేత పత్రికలో వచ్చిన అక్రమ నిర్మాణాల కథనంపై స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాల యజమానికి నోటీసులు జారీ చేశామని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు,తెలిపారు. పత్రికలలో వచ్చిన కథనాలపై స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోకుండా నామమాత్రపు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలపై సీరియస్ గా చర్యలు తీసుకోకపోవడంపై స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తుక్కుగూడలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని పై వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మర్కూక్ మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి



**విజేత గజ్వేల్:** గులాబీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం పునస్కరించుకొని మర్కూక్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీజన్ 6 మండల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ గురువారం రోజు మర్కూక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.మొదటి రోజు మ్యాచ్ లు మర్కూక్,గంగపూర్,జట్లు పోటీ పడగా గంగపూర్ విజయం.అంగడికిష్టాపూర్ గణేష్ పల్లి జట్లు పోటీ పడగ అంగడికిష్టాపూర్ విజయం .భావనందపూర్ వర్ధరాజ్ పూర్ జట్లు పోటీ పడగ భావనందపూర్ విజయం శివార్ వెంకటాపూర్ నర్సన్నపేట జట్లు పోటీ పడగ శివార్ వెంకటాపూర్ విజయం .మొదటి రోజు మ్యాచ్ లు హోరా హోరిగా సాగయి.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి,భారతి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం,మండల బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్,సర్పంచ్ లు బుల్లె రాణి మల్లేశం,నరిగే సత్తమ్మ రమేష్,దుబ్బాసి భవాని బాలకిషన్,గిల్క బాలనర్సయ్య,గడ్డం శ్యామల ప్రవీణ్,రామరాజు,మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,వివిధ గ్రామాల ఉపసర్పంచ్ లు సాయిని మహేష్,వార్డ్ సభ్యులు నాయకులు సుధాకర్ రెడ్డి,బబ్బూరి శ్రీనివాస్ గౌడ్, కరుణాకర్,శ్రీనివాస్,అనిల్,సతీష్,రాజు,బాపు రాజ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విజేత వార్తకు స్పందించిన అధికారులు

నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న జిహెచ్ఎంసి అధికారులు

నామ మాత్రపు తనిఖీలు చేసిన తుక్కుగూడ జిహెచ్ఎంసి అధికారులు





**విజేత మహేశ్వరం :** అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తుక్కుగూడ జిహెచ్ఎంసి అని విజేత పత్రికలో వార్త రావడంతో విజేత వార్తకు స్పందించిన అధికారులు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తుక్కుగూడ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, టిపిఓ రఘునాథ, తెలిపారు. విజేత పత్రికలో వచ్చిన అక్రమ నిర్మాణాల కథనంపై స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాల యజమానికి నోటీసులు జారీ చేశామని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు,తెలిపారు. పత్రికలలో వచ్చిన కథనాలపై స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోకుండా నామమాత్రపు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలపై సీరియస్ గా చర్యలు తీసుకోకపోవడంపై స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తుక్కుగూడలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని పై వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఉప కేంద్రం లో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక ..!



**విజేత: హన్మకొండ :** గురువారం రోజు ఎల్లాపూర్ విద్యుత్ ఉప కేంద్రం లో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక ను సి జి అర్ ఎఫ్ ఛైర్పర్సన్ అధ్యక్షతన నిర్వహిచదము జరిగిందీ. ఈ సమావేశాలలో హసన్పర్తి మండలం లోని విద్యుత్ వినియోగదారులు పాలుగొన్నారు. ఇందులో భాగంగా చాల సమస్యలు పరిష్కారించ బడినవి. ఇంకా విద్యుత్ కు సంబందించి ఏ సమస్యలు అయినా సి జి అర్ ఎఫ్ -1లో సంప్రదించి ఫిర్యాదు చేయాలి అని చైర్ పర్సన్ చెప్పారు . అనంతరం వారు

**ఈ క్రింది అంశాలపై చర్చించారు:**

1. ఈఆర్సి కొత్త నిబంధనల ప్రకారం, 1 కిలోమీటరు కంటే తక్కువ దూరంలో ఉన్న కొత్త వినియోగదారులు లైన్ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు.
2. రాబోయే వేసవి కాలంలో నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలని ఆదేశించారు.
3. భద్రతా చర్యలు పాటిస్తూ నిర్వహణ పనులు చేయాలని సూచించారు.
4. 100% వసూళ్లను సాధించాలని ఆదేశించారు.
5. వినియోగదారుల సమస్యలను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సమావేశానికి పి. అశోక్, ఏడీఈ హసన్పర్తి, రాజిరెడ్డి ఏఏఓ, శిరీష్ ఏఈ హసన్పర్తి, సత్యనారాయణ ఏఈ చింతగట్టు టౌన్, తరుణ్ కుమార్ ఏఈ చింతగట్టు రూరల్ ఓ.ఎం సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు డిఎన్ఆర్ చేయూత సంస్థ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణి



**విజేత వెంకటాపురం. (నూగురు) :** వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిఎన్ఆర్. ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ట్రస్ట్ వారు ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవివి. సత్యనారాయణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారికి నాణ్యమైన స్టడీ మెటీరియల్ను ఉచితంగా అందజేసిన డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పరీక్షల సమయంలో ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నటువంటి 137 విద్యార్థులకు 2800 రూపాయల గల స్టడీ మెటీరియల్ ప్రతి ఒక్క విద్యార్థికి అందజేయడం జరిగింది.దీనిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ:**

"పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యనందించడంలో మా ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుంది. పదవ తరగతి అనేది విద్యార్థుల జీవితంలో కీలకమైన మలుపు. సరైన వనరులు లేక ఏ విద్యార్థి చదువులో వెనుకబడకూడదనే లక్ష్యంతో ఈ మెటీరియల్ పంపిణీ చేశాము. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం."ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి శ్రీనివాస్, జై సుజాత, బి జయరాం, గంగా , చెల్లెమ్మ , సిహెచ్ శేష నరసింహారావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు పుస్తకాలు అందుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఉచిత పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించిన జెసిఐ సికింద్రాబాద్ ప్యారడైస్



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని, జేసీఐ సికింద్రాబాద్ ప్యారడైస్ (అఖిల మహిళల జేసీఐ చాప్టర్) ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్ లక్డీకాపూల్లోని మహావీర్ హాస్పిటల్లో ఉచితంగా సర్వికల్ క్యాన్సర్ గుర్తింపుకు ఉపయోగపడే పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది మహిళలు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. సర్వికల్ క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, అందుకే మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమానికి జేసీఐ సికింద్రాబాద్ ప్యారడైస్ అధ్యక్షురాలు జెఎఫ్ఎం శిల్ప లింగా నాయకత్వం వహించగా, ప్రాజెక్ట్ చైర్పర్సన్ జెసి రాధిక దామరాజు సమన్వయం చేశారు. మహిళల్లో క్యాన్సర్పై అవగాహన పెంచడం, ముందస్తు నిర్ధారణ ద్వారా ప్రాణాలను రక్షించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సమాజంలో మహిళల ఆరోగ్యంపై చైతన్యం పెంచే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని పలువురు అభినందించారు.

## అస్త్రం గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు

కె ఎల్ ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బైరగూడ సర్పంచ్ పల్స కృష్ణ గౌడ్

కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్న నేతలు



**విజేత మహేశ్వరం :** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, మహేశ్వరం నియోజకవర్గం కోసం నిరంతరం శ్రమిస్తున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు బీఆర్ఎస్ నేతలు. కందుకూర్ మండలం బైరాగిగూడ సర్పంచ్ పల్స కృష్ణగౌడ్, సహా పలువురు నాయకులు మూడు రంగుల కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కెఎల్ఆర్, మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ , బీజేపీ పార్టీలు మహేశ్వరం నియోజకవర్గంలో ఉనికిని కోల్పోతున్నాయని స్పష్టం చేశారు. బైరాగిగూడ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని... గులాబీపార్టీని వీడి కాంగ్రెస్ లో చేరినట్లు కృష్ణగౌడ్ తెలిపారు. కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, దూరదృష్టి, ఫ్యూచర్ సిటీ, మహేశ్వరం అభివృద్ధిపై విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. కె ఎల్ ఆర్ , సమక్షంలో కాంగ్రెస్ లో చేరటం సంతోషంగా ఉందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకం పేదలకు ఒక భరోసా



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని పతికుంటపల్లి గ్రామంలో అమలవుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ జుట్టు శేఖర్ ,టెక్నికల్ అసిస్టెంట్ ప్రత్యక్షంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేదలకు ఒక భరోసా, దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఉపాధి కూలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ,పని ప్రదేశంలో కూలీలకు కచ్చితంగా నీడ సౌకర్యం కల్పించాల్సిందిగా ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులు కూలీలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా బాధ్యతగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు, గ్రామ అభివృద్ధి దిశగా చేపడుతున్న ఉపాధి హామీ పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కార్మికులు, పాల్గొన్నారు.

# మాయమైపోతున్న రాయి కుంట చెరువు ట్టించుకోని అధికారులు








జెసిపి టిప్పర్లను వాహనాలు ను అడ్డుకున్న గ్రామస్తులు

మంఖాల్ లో రాయి కుంట చెరువులో మట్టి నింపుతున్న భూమాపియా

**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం మంఖాల్ గ్రామంలో 67వ వార్డు పరిధిలో సర్వేనెంబర్ 615, 614, లో రాయి కుంట చెరువు కబ్జాకు గురవుతున్న మహేశ్వరం మండలం రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగల్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ సుందర్, స్థానికులు ఊళ్ళ వెంకటేష్ యాదవ్, జగదీష్ యాదవ్, ఆరోపించారు, చెరువులు, కుంటలు, కబ్జా కాకుండా ప్రభుత్వం వాల్టో చట్టం తీసుకొచ్చిన సంబంధిత అధికారులు ల్యాండ్ మాఫియాకు, కబ్జాదారులతో కుమ్మక్కై చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు అని స్థానికులు విమర్శించారు , చెరువుకున్న ఫుల్ ట్యాంక్ లెవెల్ ( ఎఫ్ టి ఎల్ ) ఉన్న హద్దు రాళ్లు తొలగించి 10 టిప్పర్ వాహనాలలో, రెండు జెసిపిలతో మట్టిని తెచ్చి లెవెల్ చేయడం జరుగుతుంది, రావికుంట చెరువు కబ్జాకు పాల్పడుతుంటే స్థానికులు అడ్డుకుంటే, భూమాపియ్యావారు దౌర్జన్యానికి దిగుతున్నారని ఆరోపించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువును కబ్జాకు పాల్పడుతున్న, వారిపై వాల్టో చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేసి చెరును కాపాడాలని కోరుతున్నారు, అడ్డుకున్న వారిలో మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగళ్ళ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల సుందర్, స్థానికులు ఊళ్ళ వెంకటేష్, యాదవ్, జగదీష్ యాదవ్, కే శ్రీనివాస్,ఆర్ ప్రకాష్,మంఖా ల్ రైతులు ఉన్నారు.

# కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా ప్రచార నిర్వహించిన వినయ్ కుమార్ రెడ్డి





**విజేత,ఆర్మూర్ :** 7వ,8వ,9 వార్డులలో కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థులు గుజ్జేటి పుష్పలత-రాము మరియు జయపాల సుద్దపల్లి గంగాధర్, ఆకుల రాములు వార్డులలో పర్యటించి ఆట్టహాసంగా కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మరియు ఆర్మూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్ ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అమృత్ 2 పథకం కింద 43కోట్ల రూపాయలు మంచి నీటి పథకం కింద తీసుకొచ్చాము ఆర్మూర్ లో నీటి ఎద్దడి అనేది రాబోవు 34 సంవత్సరాల వరకు లేకుండా చేయడమే లక్ష్యంగా మంత్రి సీతక్కచే ప్రారంభించామని,అంతేకాకుండా 18.70 లక్షల రూపాయలు నిధులు కూడా రోడ్ల అభివృద్ధికి తీసుకొచ్చాము మరియు గుండ్ల చెరువు అభివృద్ధికి నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించి ఆ యొక్క చెరువు సుందరీకరణను చేశాము.అంతేకాకుండా గతంలో కింద 29 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టాము.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే ఆర్మూరుని ఇంకా అభివృద్ధి పథకంలో తీసుకెళ్తానని వినయ్ కుమార్ రెడ్డి ప్రజల సాక్షిగా ప్రకటించారు. రేవంతన్న ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రకటించింది అన్ని గ్యారెంటీలను నెరవేర్చింది. మహిళలకు ఉచిత బస్సు పథకం గాని రేషన్ లో సన్న బియ్యం,ఉచిత విద్యుత్తు,ఇలా ఎన్నింటినో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చి అట్టడుగు నా ఉన్న అణగారిన వర్గాల ప్రజలకు పథకాలను చేరువచేసింది ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన ఘనవిజయం అందువల్ల చేతి గుర్తుకి ఓటెయ్యాలని ఆర్మూరు నియోజకవర్గాన్ని గాని ఆర్మూర్ పట్టణాన్ని గాని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ప్రకటించారు. వారితోపాటు పాల్గొన్న ఆర్మూర్ కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు అంటే ముఖ్యంగా వివిధ గ్రామాల సర్పంచులు మండల అధ్యక్షులు వార్డు కాంగ్రెస్ నేతలు మహిళా కార్యకర్తలు ప్రజలు భారీగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పెన్షనర్ల అరెస్టులు సరికాదు.. వారిని బేషరతుగా విడుదల చేయాలి






ఎస్జిపిఏటి ఖమ్మం జిల్లా శాఖ

**విజేత ఖమ్మం :** మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలకై ప్రాతినిధ్యాలు, నిరాహార దీక్షలు,ధర్నాలు చేసినా ప్రభుత్వం నుండి స్పందన లేదు.తమ సమస్యలను గవర్నర్ కి నివేదించుకోవాలని పెన్షనర్లు ప్రయత్నిస్తే వారిని అరెస్ట్ చేయడం బాధాకరమని,తక్షణమే అరెస్ట్ చేసిన పెన్షనర్లను బేషరతుగా విడుదల చేయాలని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ డిమాండ్ చేశారు. పెన్షనర్ల బకాయిలు చెల్లించేలా తగు చర్యలు సత్వరం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్జిపిఏటి) ఖమ్మం జిల్లా శాఖ డిమాండ్ చేస్తున్నదని, లేనట్లయితే ఎస్జిపిఏటి ఆధ్వర్యంలో పెన్షనర్లు పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నారని పరిశపుల్లయ్య, రాయలరవికుమార్ తెలిపారు.

# నేడు బగలాముఖి శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవం!



వెయ్యి మంది సుహాసి నులచే హ రిద్రార్చన!!

వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న పబ్బ స్వరూపారాణి రమేష్ గుప్తా కుటుంబ సభ్యులు!!!






**విజేత,శివంపేట :** అత్యంత శక్తి పీఠాలలో ఒకటైన శివంపేట లో వెలిసిన శ్రీ భగలాముఖి శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అమ్మవారి ఉపసకులు శాస్తుల లక్ష్మి వెంకటేశ్వర శర్మ తెలిపారు. బగలాముఖి ట్రస్ట్ సభ్యుల సహకారంతో నిర్వహించే బగలాముఖి శక్తిపీఠం ప్రతి వార్షికోత్స వేడుకలకు భక్తుల కోలహాల మధ్య అమ్మవారికి రుద్రయామాల బగల అష్టోత్తర శతనామార్చనలు అమ్మవారికి ప్రీతి పాత్రమైన పసుపుతో వెయ్యి మంది సువాసీనులతో ఆరిద్రార్చన నిర్వహించడమే కాకుండా విశేష పూజలతో పాటు మహా మంత్రావనం శ్రీ భగలాముఖి అమ్మవారికి పల్లకి సేవను నిర్వహించడం జరుగుతుందని శక్తిపీఠ వ్యవస్థాపకులు బగలాముఖి,ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ తెలిపారు అమ్మవారి తృతీయ వార్షికోత్సవ జన్మస్థవ వేడుకలకు పుష్పగిరి జగద్గురులు మహాసం స్థానం పీఠాధిపరులు శ్రీ శ్రీ అభినవోదండ విశ్వ శంకర భారతి మహాస్వామి ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని ఆయన తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మ వారి ఆశీస్సులు పొందాలని అన్నారు. బగలాముఖి శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవమునకు విచ్చేసిన భక్తులకు, శక్తిపీఠం స్థలదాత పబ్బ స్వరూపారాణి, రమేష్ గుప్తా, పబ్బ స్వాతి, మహేష్ గుప్తా, కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గురు పీఠం ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులను పొందాలని అన్నారు.

# పొన్కల్ పాఠశాల విద్యార్థులకు వనదర్శిని




**విజేత మామడ :** విద్యార్థులకు పర్యావరణం, అడవులను పరిచయం చేసేందుకు గాను నిర్మల్ డీఎఫ్ఓ, ఎఫ్డిఓ,దిమ్మదుర్తి రేంజ్ ఎఫ్ఆర్ఓ ల ఆహ్వానం మేరకు వనదర్శని కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు మండలం లోని పొన్కల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తుర్కం చెరువు అటవీ ప్రాంతాన్ని సందర్శించారు.అక్కడ విద్యార్థులకు అటవీ సంరక్షణ ప్రకృతి ,పర్యావణం గురించి అవగాహన కల్పించారు, అలాగే క్విజ్, డ్రాయింగ్,జీకే వంటి కాంపిటీషన్ లను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు, వారిని సఫారీ వాహనంలో అటవీ వనం లో తిప్పి హుషారెత్తించారు. అనంతరం వన భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ నాగిని భాను,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైస అరవింద్ కుమార్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ ఇతర అటవీ అధికారులు , ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# 29వ వార్డు ను అభివృధి చేసి చూపిస్తా

29 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మేడి పున్నంచంద్రు



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ 29వార్డు అభ్యర్థి మేడి పున్నంచంద్రు పార్టీ శ్రేణులతో మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ వార్డులో నెలకొనీ ఉన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలో తనను గెలిపిస్తే 29వ వార్డు రూపురేఖలు మార్చేస్తానని హామీ ఇచ్చారు.వార్డు లో నెలకొని ఉన్న అండర్గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య పరిష్కరిస్తానని, గోదావరి త్రాగు నీరు అందించేలా కృషి చేస్తానని, వార్డు లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి సన్న బియ్యం, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్, గ్యాస్ సబ్సిడీ, వంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. బెల్లంపల్లి పట్టణంలో గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, ట్రాఫిక్ నియంత్రణ కోసం రోడ్ల వెడల్పు, నూతన కూరగాయల మార్కెట్, సీసీ డ్రైన్స్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే 29వ వార్డు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపెడతానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వైశ్య సంఘం నాయకులు రేణుకుంట్ల శ్రీనివాస్, పాత భాస్కర్, రంగు రామన్న, వార్డ్ ప్రజలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి సహాయం అందజేసిన గ్రామ సర్పంచ్: మాలోత్ ఆశీషి మనోహర్



**అక్షర విజేత మాసాయిపేట :** ఈరోజు మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలో గల చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో వారం రోజుల క్రితం ఎరుకల రవి మరణించడంతో వారి కుటుంబం పెద్దదిక్కు లేకుండా అనాథ ఇవ్వడం జరిగింది. తమ వంతు సాయంగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అంసి మనోహర్ అవ్వడం జరిగింది. మరియు 5 వ వార్డు సభ్యురాలు చేపూరి శిరీష సాయి 1000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ చారి, మాజీ ఉప సర్పంచ్ ముదిరాజ్ బాలకృష్ణ , ఎస్ సి సంఘం అధ్యక్షుడు చిన్నోళ్ల భాస్కర్, పొన్న శ్రీనివాస్ ,అందే లింగం ,ఎరుకల భూషణం, గొల్ల రమేష్ మరియు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ 17 వవార్డు

అభ్యర్థిను గెలిపించండి

మీ కష్టాన్ని నా భుజాన వేసుకుంటా

ప్రతి ఇంటికి అండగా ఉంటా

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**విజేత,దేవరకొండ :** రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకొండ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో స్థానిక కార్యకర్తలు,నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లిఏకుల కరుణాకర్ వై ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడి పనిచేస్తోందని, పేదలు, మధ్యతరగతి వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు దేవరకొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం సాధిస్తే పట్టణాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు దేవరకొండ పట్టణంలోని 17వ వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని, త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై ఎస్ కరుణాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వమైన మద్దతు లభిస్తోందని, ప్రతి వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# కరీంనగర్ జిల్లా చొప్పదండిలో "ప్రజా పాలన ప్రగతి బాట" కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**విజేత చొప్పదండి:** కరీంనగర్ జిల్లా చొప్పదండి లొ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి గుమ్లాపూర్ లో ఏర్పాటు చేసిన ఎన్నికలబహిరంగ సభలో పాల్గోని ప్రశాంగించారు ఈ ప్రసంగంలో తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తామని కరీంనగర్ గడ్డపై నుంచి సోనియా గాంధీ మాట ఇచ్చారు ఎన్ని అవాంతరాలు ఎదురైనా సర్వం కోల్పోయినా.ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారుఅనిఅన్నారు పదేళ్లు అంది వచ్చిన అధికారాన్ని అవకాశాన్ని ఉపయోగించుకుని బీఆరెస్ నాయకులు వేల కోట్లు సంపాదించుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేం లేదు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు వాళ్లు విషం చిమ్ముతున్నారు. పదేళ్లలో కనీసం పేదలకు డబుల్ బెడ్రూంలు కూడా ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుకుంటున్నాం రైతులకు ఉచిత కరెంట్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్.. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నాం సన్నబియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచితసౌకర్యం అందించాం నిన్న ఢిల్లీ నుంచి వచ్చిన పెద్దమనిషి పాలమూరుకు వచ్చిండు బండి సంజయ్, కిషన్ రెడ్డి, డీకే అరుణ మీ జాతీయ నాయకులందరినీ తీసుకూరండి మా కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా బీజేపీని గెలవనీయరు గతంలో పాలమూరుకు వచ్చిన ప్రధాని మోదీ పాలమూరు రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా రాష్ట్రానికి వచ్చిన జాతీయ అధ్యక్షుడు ఆ విషయాన్ని ఎందుకు ప్రస్తావించలేదు మెట్రో రైలు రెండో విడత గురించి మాట్లాడలేదు, కాళేశ్వరం విచారణపై మాట్లాడలేదు మూసీ ప్రక్షాళన నిధుల ఊసు ఎత్తలేదు.. ఏం మొహం పెట్టుకుని బీజేపీ జాతీయ నాయకులు రాష్ట్రానికి ప్రచారానికి వస్తున్నారు? బీజేపీ, బీది ఫెవికాల్ బంధం పార్లమెంటు ఎన్నికల్లో బీఆరెస్ అవయవ దానం చేసి బీజేపీని 8 స్థానాల్లో గెలిపించింది అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసి కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయాలని కేంద్రానికి పంపించాం ఆరు నెలలైనా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు కాళేశ్వరం కేసీఆర్ కు ఏటీఎంగా మారిందన్న ప్రధాని ఎందుకు సీబీఐ విచారణ చేపట్టలేదు ఫార్ములా ఈ రేసు కేసులో ×ూూ పై విచారణకు అనుమతి కోరుతూ లేఖ రాస్తే ఇప్పటికే స్పందన లేదు కాంగ్రెస్ ను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆరెస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి బీజేపీ, బీఆరెస్ ది చీకటి ఒప్పందం రెండేళ్లలో ఏం చేశారని బీజేపీ, బీఆరెస్ మమ్మల్ని ప్రశ్నిస్తోంది పదేళ్లలో బీఆరెస్ ఏం చేసింది, పన్నెండేళ్లల్లో మోదీ ఏం చేశారో చర్చిద్దాం రండి... రెండేళ్లలో మేం ఏం చేశామో చెబితే మీ గుండెలు పగులుతాయ్ నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం 70 వేల మంది తలలు లెక్కపెడదాం ధైర్యముంటే ఎల్బీ స్టేడియంకు రండి వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచాం చొప్పదండిలో డిగ్రీ కాలేజీ నిర్మిస్తున్నాం రైతులకు 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేశాం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించాం కేవలం రైతుల కోసమే రెండేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేశాం సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాం వరి వేస్తే ఉరి అని మీరంటే.. రైతులు పండించిన ప్రతీ గింజ మా ప్రభుత్వం కొంటుంది వ్యవసాయం పండుగ చేసి చూపిస్తున్నాం.. ఆడబిడ్డలు కట్టుకునే చీరల్లో కూడా గత ప్రభుత్వంలో కమిషన్లు తీసుకున్నారు మా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం రెండేళ్లల్లో రూ. 9 వేల కోట్లు ఖర్చు చేశాం రెండేళ్లలో రూ. 27 కోట్లు మహిళలకు రుణాలు అందించి వ్యాపారంలో ప్రోత్సహిస్తున్నాం ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసి పోయి కెసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నాడు ఆయన సడ్డకుని కొడుకు .. ఇసుకనే కాదు మిడ్ మానేరు ఇండ్లను కూడా వదలలలేదు మందు అప్పటోలేనే.. మూలుగుడు మునుపటోలేనే అన్నట్లు కేసీఆర్ వ్యవహార శైలి ఉంది. 2027 లో గోదావరి పుష్కరాలు రాబోతున్నాయి బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ఆలయాలను అభివృద్ధి చేస్తాం ఎకో టూరిజంను అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చి దిద్దుతాం మేడారం సమ్మక్క- సారలమ్మ దర్శనానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రాలేదు పేదోళ్ల దేవుళ్లను మొక్కేందుకు వాళ్లకు నామోషీ.. బీఆరెస్ ఎన్ని శాపనార్థాలు పెట్టినా మరో ఎనిమిదేళ్లు అధికారం మాదే.. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం కరీంనగర్ కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తాం వరంగల్, కరీంనగర్ జంట నగరాలుగా అభివృద్ధి చేసి రెండింటి మధ్యలో డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తాం బండి, గుండు తెచ్చేదేం లేదు.. మోదీ ముందు మాట్లాడే ధైర్యం వాళ్లకు లేదు బండి సంజయ్ మాపై రంకెలేయడం కాదు.. కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేసి కెసీఆర్ ను బొక్కలో వేయించాలి ఢిల్లీ నుంచి కరీంనగర్ మున్సిపల్ అభివృద్ధికి ఏం నిధులు తెచ్చారో బండి సంజయ్ చెప్పాలి ఎవ్వరు ఏం ఇచ్చినా ఇవ్వకపోయినా తెలంగాణ అభివృద్ధి ఆగదు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి వాళ్లను ఎన్నుకోండి.. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి మళ్లీ వస్తా..

## పోలింగ్ స్టేషన్లను పర్యవేక్షించిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ. ఐపీఎస్. డిఐజి

ఎన్నికలు సజావుగా జరిగేలా అన్నీ ఏర్పాట్లు చూడాలి.



**విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు ఈనెల 11 న ఉన్నందున రామగుండం పోలీస్ కమీషనర్.అంబర్ కిషోర్ ఝూ. ఐపీఎస్ ( డిఐజి ) రామకృష్ణాపూర్ లోని పలు పోలింగ్ స్టేషన్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు వేసేలా ఎన్నికల రోజున పోలింగ్ స్టేషన్ లలో పటిష్ఠమైన పోలీస్ బందోబస్త్ ను ఏర్పాటు చెయ్యాలని బెల్లంపల్లి ఏసీపీ.రవి కుమార్ కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటుగా బెల్లంపల్లి ఏసీపీ. రవి కుమార్,మందమర్రి సీఐ.రమేష్ రామకృష్ణాపూర్ ఎస్సై.శ్రీధర్ పాల్గొన్నారు.

## పిట్లం ముకుంద్ రెడ్డి కాలనీలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు

అవగాహన కార్యక్రమం





**అక్షర విజేత పిట్లం 5 :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ముకుంద్ రెడ్డి కాలనీలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని మొత్తం 7 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో 3 కెమెరాలు ప్రధాన రోడ్డు మార్గం, కాలనీ పరిసరాలు (360 డిగ్రీలు) మరియు ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను కవర్ చేస్తున్నాయి. ఇదే సందర్భంలో గోద్మేగావ్ గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొని ప్రజల భద్రతకు సీసీటీవీ వ్యవస్థ ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 7 సీసీటీవీ కెమెరాలను మరమ్మతు చేయడంతో పాటు, మరో 5 కొత్త కెమెరాలను ఒక వారంలోపు ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి బాన్స్‌వాడా రూరల్ సీఐ తిరుపయ్య, పిట్లం ఎస్.ఐ వెంకట్ రావు హాజరై ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించారు. కావాలంటే హెడ్లైన్ చిన్నగా లేదా బలంగా కూడా రాసి ఇవ్వగలను.

## వాటర్ ట్యాంకర్ అదుపుతప్పి గోడను ఢీకొనడంతో డ్రైవర్ కు తీవ్ర గాయాలు

**విజేత, ఇబ్రహీంపట్నం :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఎంబిఆర్ నగర్ కాలనీలో గురువారం సాయంత్రం వాటర్ ట్యాంకర్ అదుపుతప్పి ఎదురుగా ఉన్న గోడకు ఢీ కొనడం తో డ్రైవర్ గడ్డం నరసింహారెడ్డి 50 సంవత్సరాలు కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్సు కు సమాచారం ఇవ్వడంతో అయనను అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులో 3 రోజుల జైలు శిక్ష, రూ.1000 జరిమానా





**అక్షర విజేత పిట్లం 5 :** పిట్లం మండలం పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడిపిన పిట్లం గ్రామానికి చెందిన మాటంకాడి సాయిలు పట్టుబడ్డారు. ఈ కేసును విచారించిన బాన్సువాడ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ టి.గోపాల్ గారు నిందితుడికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా పిట్లం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ టి. వెంకట్ రావు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమని, ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం కలిగిస్తుందని హెచ్చరించారు. ఇటువంటి నేరాలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ప్రజలు బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి రోడ్డు భద్రతకు సహకరించాలని సూచించారు.

## సంచలన వార్తలు రాయడంలో అక్షర విజేత జాతీయ దినపత్రిక నెంబర్ వన్

ప్రతిక్షణం ప్రజా సమస్యల పై పోరాటం

పోలికపాడు గ్రామ సర్పంచ్ ఎన్, బంగారయ్య

రేవల్లి, వనపర్తి, జర్నలిస్ట్ వి.రామకృష్ణ



**విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి ;** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల కేంద్రంలోని అక్షర విజేత జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది రేవల్లి, వనపర్తి ప్రతినిధి జర్నలిస్ట్ రామకృష్ణ అలాగే పోలికపాడు గ్రామ సర్పంచ్ ఇన్ బంగారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆవిష్కరణలో పోలికపాడు గ్రామ సర్పంచ్ ఎన్, బంగారయ్య మాట్లాడుతూ సంచలనమైన వార్తలు రాయడంలో అక్షర విజేత జాతీయ దినపత్రిక ముందంజలో ఉంటుందని అలాగే ప్రతిక్షణం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల కోసం అలాగే అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యల పైన పోరాడుతూ ఉన్న ఏకైక పత్రిక అక్షర విజేత జాతీయ దినపత్రిక అని ఆయన కొనియాడారు. అదేవిధంగా జర్నలిస్టు రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పటికీ ఎప్పటికీ ప్రజా సమస్యలపైనే మా పత్రిక పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు అలాగే వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## డ్రంకెన్ డ్రైవ్ కేసులో 3 రోజుల జైలు శిక్ష, రూ.1000 జరిమానా



**అక్షర విజేత పిట్లం 5 :** పిట్లం మండలం పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడిపిన పిట్లం గ్రామానికి చెందిన మాటంకాడి సాయిలు పట్టుబడ్డారు. ఈ కేసును విచారించిన బాన్స్వాడ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ టి.గోపాల్ గారు నిందితుడికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా పిట్లం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ టి. వెంకట్ రావు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమని, ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం కలిగిస్తుందని హెచ్చరించారు. ఇటువంటి నేరాలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ప్రజలు బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి రోడ్డు భద్రతకు సహకరించాలని సూచించారు.

## హోం వర్క్ చేయలేదని విద్యార్థిపై అమానుషం


శ్రీ నారాయణ హైస్కూల్ యాజమాన్యం తీరుపై ఆగ్రహం






**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ప్రైవేట్ స్కూల్ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన యాజమాన్యం రాక్షసంగా ప్రవర్తించింది.కేవలం హోం వర్క్ చేయలేదని సాకుతో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని కర్రతో విచక్షణారహితంగా కొట్టి చిత్రహింసలకు గురిచేశారు.ఈ దారుణ ఘటన గణపురం మండలంలోని శ్రీ నారాయణ హైస్కూల్లోచోటుచేసుకుంది.ఘటన వివరాల్లోకి వెళ్తే గణపురం మండలం పరశురాం పల్లి గ్రామపంచాయతీకి చెందిన ఉడుత సంధ్య తిరుపతి కుమారుడు ఉడత సాకేత్ కన్నా అనే విద్యార్థి స్థానిక శ్రీ నారాయణ హైస్కూల్లో ఆరో తరగతి చదువుతున్నాడు. కాగాహోంవర్క్ చేయలేదని ఆగ్రహానికి గురైన పాఠశాల యాజమాన్యం, నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థిని స్టిక్తో(కర్ర) విపరీతంగా కొట్టింది. ఈ దాడిలో విద్యార్థి ఒంటిపై తీవ్రమైన గాయాలయ్యాయి.ఈ విషయం పై తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తూ.విద్యార్థి తల్లిదండ్రులు గతంలో మూడుసార్లు యాజమాన్యానికి చెప్పారు. అబ్బాయి హెల్త్ బాగా లేదు అని హోంవర్క్ చేయలేదు సరిదిద్దాల్సింది పోయి, పసివాడని కూడా చూడకుండా ఇలా రక్తం వచ్చేలా కొట్టడంపై విద్యార్థి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. "పిల్లలను చదువుకోవడానికి పంపిస్తే, ప్రాణాలు పోయేలా కొడతారా?" అని వారు యాజమాన్యాన్ని నిలదీశారు. మీ యొక్క అబ్బాయి తో పాటు ఐదుగురిని కూడా కొట్టారు అని యజమాన్యం పై విద్యార్థి తల్లిదండ్రులకు చెబుతున్నారు. ఈ విషయంపైఅధికారులు స్పందించాలిపాఠశాలల్లో శారీరక దండనను ప్రభుత్వం పూర్తిగా నిషేధించినప్పటికీ, శ్రీ నారాయణ హైస్కూల్ యాజమాన్యం ఇలాంటి చర్యలకు పాల్పడటంపై స్థానికులు మండిపడుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ( డీఈవో) తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారం నాగరాజు 23వ బిజెపి అభ్యర్థి





**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపాలిటీ కేంద్రంలో 23వ బిజెపి అభ్యర్థి అన్నారం నాగరాజు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపికి ఓటు వేసి గెలిపించాలని ఆయన గడపగడపకు తిరుగుతూ భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.బిజెపికి ఓటు వేసి 23వ కౌన్సిలర్గా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నాయకత్వంలో బిజెపి పార్టీ పటిష్టంగా ఉందని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని తాను 24 గంటలు ప్రజల మధ్య ఉంటానని ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తానని అలాగే ఎమ్మెల్యే ప్రోత్సాహంతో నిధులు తెచ్చి 23వ వార్డు అభివృద్ధిని ప్రగతి పథంలో పథంలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సరఫరా చేస్తాం

సర్పంచ్ బోయిని రమేష్



**విజేత : చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామంలో రాబోవు ఎండాకాలం దృష్ట్యా గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ఉండాలనే ఉద్దేశంతో మంచినీటి సరఫరా వ్యవస్థపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. గ్రామంలో ఉన్న బోరు బావులు,వాటర్ ట్యాంకులు,మోటార్లు, పైప్‌లైన్లు,వాల్వులు మొదలైన వాటి పనితీరును పరిశీలించి, ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బోయిని రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోజువారీ మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిషన్ భగీరథ నీరు గ్రామంలో ప్రతి ఇంటికి అందించాలని వాటర్ ట్యాంక్ వద్ద ఏమైనా లీకేజీలు, గేట్ వాల్స్ లికేజి ఉంటే సరిచేస్తామన్నారు. ఎక్స్ రోడ్ వద్ద బోర్ నుండి నేరుగా పైపులైన్ ద్వారా ట్యాంకులోకి ఎక్కించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్,ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్ ఆర్డబ్ల్యూఎస్ జ్ఞానేశ్వరి గ్రామ కార్యదర్శి అరుణ్ కుమార్, ఉపసర్పంచ్ పూదరి పరశురాములు, వార్డు సభ్యులు శ్రీనివాస్, పోతరాజు మునిందర్, జేరిపోతుల పరశు రాములు,మిషన్ భగీరథ ఇన్చార్జిలు శ్రీకాంత్,అనిల్ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు

## బీర్కూర్‌లో పోలీస్ అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత బీర్కూర్ 5 :** బీర్కూర్: మహాత్మా జ్యోతి బా పూలె పాఠశాలలో గురువారం మాదక ద్రవ్యాలు, మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలు, యువత పెడదారి వంటి సామాజిక అంశాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు బీర్కూర్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ మహేందర్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై టోల్ ఫ్రీ నంబర్ 1930, షీ టీమ్ సేవల కోసం 8712686094 నంబర్‌ను ఉపయోగించాలని భోజ పార్వతి, అనిల్ విద్యార్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ, మంచి లక్ష్యంతో చదువుపై దృష్టి పెట్టాలని, చిన్న తప్పిదాలు కూడా జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీలు ప్రభాకర్, సాయిలు మాటలు, పాటల రూపంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతి బా పూలె స్కూల్/కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. శివకుమార్, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## ఓ వైపు సీఎం బహిరంగ సభ

కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరిక



**విజేత చొప్పదండి :** సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో గుమలాపూర్ గ్రామానికి చెందిన గడుగు రాజేశం ను సొంత పార్టీ వాళ్లు అరెస్టు చేయించడంతో విసిగి చెందిన అతను కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ గూటికి చేరారు. ఈ కార్యక్రమంలో లోక రాజేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు నరేష్ రావణ్, బిసవేని రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్



**విజేత: హుస్నాబాద్ :** రెండవ విడత మున్సిపల్ ఎన్నికల లో భాగంగా హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను పురపాలక సంఘ కమిషనర్ టీ. మల్లికార్జున్ ప్రారంభించారు.ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యము ను ఎలక్షన్ డ్యూటీ ఉన్న ఉద్యోగులు ఉపయోగించుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com